అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
ఆదివారం 2-7-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 | సంచిక : 182 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 16 పేజీలు (పెదలో సోపతి) | వెల : 8.00

కళలను రక్షించుకోవాలనే గొప్ప సంకల్పం అభినందనీయం

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకటయ్య నాయుడు
- దారు విష్ణుమూర్తి శిల్పాన్ని ఆవిష్కరణ



నవతెలంగాణ-కంటోన్మెంట్

హైదరాబాద్ బోయనపల్లిలోని అనురాధ టింబర్ డిపోలో అనురాధ టింబర్స్ ఇంటర్నేషనల్ సంస్థ రూపుదిద్దుకున్న శ్రీ మహావిష్ణువును అనంతశయన మూర్తిగా దారు శిల్పాన్ని శనివారం మాజీ ఉ పరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహావిష్ణువు పవళించిన సజీవ శిల్పంగా దారు శిల్పం మలచడం గొప్ప ఆధ్యాత్మిక భావాన్ని కలిగించిందని అన్నారు.. చదలవాడ తిరుపతిరావు శ్రీనివాసరావు కుటుంబీకులు చేసిన అద్భుత కళాఖండాన్ని ఆయన అభినందించారు. విషయాన్ని స్పష్టం చేస్తూ గొప్ప చిత్రకళ రూపాన్ని చేసిన ప్రముఖ కళాకారుడు గిరిధర్ గౌడ్, బర్మాకు చెందిన చిత్రకారులను, మహాబలిపురం చిత్రకారుల పనితీరును ఆయన కొనియాడారు.. చదలవాడ సోదరులు వ్యాపార దృక్పథంతో కాకుండా కళలను రక్షించుకోవాలనే గొప్ప సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామమని అన్నారు.. దేశ నాగరికత, కళా , సంగీత, సాహిత్య సంపదను కాపాడుకుంటూ భావితరాలకు అందించి సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతుందని పేర్కొన్నారు.. భారతదేశం శక్తివంతంగా తయారైందని ఆధ్యాత్మిక భావనను మరింత పెంపొందించుకుంటూ తరతరాలకు ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత అందరికీ ఉందని అన్నారు. చదలవాడ సోదరులు వ్యాపార కాకుండా భావితరాలకు గుర్తించుకునేలాగ విష్ణుమూర్తి.. రూపొందించటం మహత్తరమైనలను అభినందిం చారు.

అనురాధ టింబర్ అధినేత చదలవాడ తిరుపతి రావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల శ్రమ తర్వాత దారు శిల్పం రూపు సంతరించుకుంది అని అన్నారు. టేకు బర్మా అరణ్యంలో లభించిన అరుదైన మహా వఅక్షాన్ని వేలంపాటలో దక్కించుకొని విశేషమైన మహావిష్ణు రూపంగా మార్చామని తెలిపారు.. విగ్రహ తరలింపులో అనుమతులకు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ చివరికి స్వదేశానికి విగ్రహాన్ని సజావుగా తీసుకొచ్చామని అన్నారు.. వ్యాపార కోణంలో ఆలోచించకుండా ఆధ్యాత్మిక భావన భావితరాలకు అందించాలన్న ప్రధాన ఉద్దేశంతో గొప్ప మహత్కార్యన్ని నిర్వహించామని అన్నారు. బర్మాలోని టేకు అరణ్యంలో లభించిన మహా వఅక్షాన్ని అద్భుత కళా నైపుణ్యంతో మహావిష్ణు రూపంగా మలిచారు. భారతదేశ, బర్మా శిల్ప కళాకారులు చేసిన చారిత్రాత్మక శిల్పకళాకాండంగా భావితరా కు భవ్య రూపంగా తీర్చిదిద్దారు.. ఐదు సంవత్సరాలపాటు అనుమతుల పేరిట అనేక అడ్డంకులు ఎదుర్కొని ఎట్టకేలకు సకల దేవతామూర్తులతో కలగలిపి 84 చిన్న శిల్పాల కలయికతో శ్రీ అనంత సేన మహా విష్ణుమూర్తి ఏ కాండీ దారు శిల్ప విగ్రహాన్ని రూపొందించారు. 21 అడుగుల పొడవు ఎనిమిదిన్నర అడుగుల ఎత్తు 20 అడుగుల కైవారం కలిగిన టేకు దుంగను బోయిన్‌పల్లి అనురాధ టింబర్స్ కుటుంబీకులు బర్మా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేలంపాటలో దక్కించుకున్నారని చెప్పారు. ప్రపంచంలోని అతిపెద్ద మహావఅక్షాన్ని ముక్కలు చేయకుండా బర్మాలోనే కొంత భాగం మహోత్తర రూపమైన మహావిష్ణు రూపాన్ని చెక్కి.. అనంత శేష శయన శ్రీ మహా విష్ణుమూర్తి దారు శిల్పంగా తుది మెరుగులు దిద్దారు. అనంతరం శిల్ప కళాకారులతో పాటు చదలవాడ కుటుంబీకులను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చదలవాడ తిరుపతి రావు, కుమారులు శ్శరత్ బాబు , కిరణ్ కుమార్, అనురాధ టింబర్స్ ఇంటర్నేషనల్, సిబ్బంది పాల్గన్నారు.



అధ్యాపకులకు సకల శాస్త్రాల పట్ల అవగాహన ఉండాలి



నవతెలంగాణ-ఓయూ

అధ్యాపకులకు చారిత్రక దృష్టితో పాటు సకల శాస్త్రాల పట్ల అవగాహన ఉన్నప్పుడే బోధనా రంగంలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పవచ్చని ప్రముఖ రచయిత, విమర్శకుడు ప్రొ.కొలకలూరి ఇనాక్ వ్యాఖ్యానించారు. శనివారం ఓయూలోని హ్యూమన్ రీసోర్స్ డెవలప్మెంట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన తెలుగు పునశ్చరణ తరగతులకు గౌరవ అతిథిగా వారు హాజరై మాట్లాడారు. చరిత్రను అధ్యయనం చేసే క్రమంలో స్పష్టమైన దక్పథం కలిగి ఉండాలన్నారు. సమాజాన్ని మార్చగలిగే శక్తి అధ్యాపకులకు మాత్రమే ఉందన్నారు. అత్యంత జాగరూకతతో అధ్యాపకులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రి మాట్లాడుతూ భాష మనిషి భావాలను వ్యక్తం చేసే సాధనమనీ, మాతృ భాషల ఔనత్యం ఈ కాలంలో పెరిగిందన్నారు. పునశ్చరణ తరగతుల ద్వారా ఉత్తమ అధ్యాపకులుగా మారడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఇవాళ్టి సందర్భంలో స్త్రీ విద్యా ప్రాధాన్యత పెరిగింద న్నారు. డిగ్రీ మూడేండ్లలో తెలుగు బోధన తప్పని సరి చేసస్తూ ఉన్నత విద్యా మండలి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఓయూ తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొ.సి.కాశీం మాట్లాడుతూ ప్రతి అధ్యాపకునికీ అవసరమైన బోధన ప్రణాళికలను రూపొందించినట్టు చెప్పారు. తరగతులకు పూర్తి స్థాయిలో హాజరయ్యే ఉత్తమ అధ్యాపకులుగా రూపొందాలని సూచించారు.

సమాజంలో ఉన్న ప్రగతి నిరోధక భావాలను తొలగించి, ఉన్నత మానవీయ సమాజాన్ని రూపొందించే ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రొ.కాత్యాయని విద్మహే సాహిత్య అధ్యయన పద్ధతులపై, ప్రొ.దార్ల వెంకటేశ్వరరావు సాహిత్య బోధన పద్ధతులపై, డా.సుంకిరెడ్డి నారాయణరెడ్డి, సాహిత్య చరిత్ర రచన పద్ధతులపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 84 మంది అధ్యాపకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌డీసీ డైరెక్టర్ ప్రొ.స్మితా సి పవార్, తెలుగు శాఖ పార్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు ప్రొ.సాగి కమలాకర శర్మ, ప్రొ.సూర్య ధనుంజయ్ పాల్గొన్నారు.

కులాలు, మతాల పేరుతో దూషించడం సరికాదు



నవతెలంగాణ-అంబర్‌పేట

కులాలు, మతాల పేరుతో దూషించడం సరికాదని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కొంతకాలంగా అంబర్ పేటలో కొంతమంది పనిగట్టుకుని వాట్సప్ గ్రూపుల్లో బీఆర్‌ఎస్ నేతలను కులం పేరుతో దూషిస్తున్నారని పేర్కొన్నారు. వీరి చేష్టల వల్ల నియోజకవర్గంలో పార్టీకి తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. వీరి వెనకాల ఎవరో ఉండి నడిపిస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలనీ, చెప్పుడు మాటలు విని కులం పేరుతో దూషించడం వల్ల వారిపై కేసులు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయనీ, దీనివల్ల వారికే ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఇది వారు గమనించాలని కోరారు. ఇక్కడ జరుగుతున్న విషయాలను పార్టీ అధిష్టానం నిచితంగా గమనిస్తుందనీ, తాను కూడా పార్టీ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

మాలలకు దళిత బంధు ఇవ్వాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

'దళిత బంధు' మొదటి విడతలో మాలలు, నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందనీ, త్వరలో విడుదల చేసే రెండో విడత జాబితాలో మాలలు, అర్హులైన నిరుపేద దళితులకు దళిత బంధు ఇచ్చి సరైన న్యాయం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఎమ్మెల్యేల్లో ఎక్కువగా మాదిగలే ఉండటం వల్ల మాదిగలకే నూటికి 90శాతం దళిత బంధు దక్కిందన్నారు. నిరుపేదలైన మాలలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బంధు వల్ల చాలా వరకు దళితులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారనీ, పైగా దళిత బంధు పథకానికి ఖర్చు చేసే ప్రతి పైసా ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచే తప్ప సాధారణ బడ్జెట్ నుంచి కాదనే విషయం తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. ఆయా నియోజకవర్గాల ప్రజలు, ప్రతినిధులు ఈ విషయంలో వివక్ష చూపవద్దని కోరారు.

రేపు జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదుట ధర్నా





నవతెలంగాణ-జూబ్లీహిల్స్

భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3వ తేదీన జీహెచ్‌ఎంసీ ఆఫీస్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి చేపట్టే మహాధర్నాలో జూబ్లీహిల్స్ జోన్‌లోని భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ నాయకులు కోరారు. మధురానగర్ వెంగళరావు నగర్ డివిజన్లలోని కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిరసన తెలిపి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్మికులందరికీ డబల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలనీ, దరఖాస్తు చేయని వారికి, అప్లికేషన్ పెట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలనీ, కొల్లూరులో కట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి కార్మికులందరికీ వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్ ఎదుట సోమవారం జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు రాపర్తి అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వీడి ప్రసాద్, రాంబాబు, కుమార్, ముత్తయ్య, పుల్లయ్య కృష్ణ, ఎం.రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఓయూ : ఈ నెల 3వ తేదీన తలపెట్టిన చలో జీహెచ్‌ఎంసీని విజయవంతం చేయాలని సీఐటీయూ సికింద్రాబాద్ కార్యదర్శి టి.మహేందర్ కోరారు. తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక సీఐటీయూ, డీవైఎఫ్ఐ, ఐద్వా, కేవీపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని చేపట్టే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. వారసిగూడలో శనివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.మహేందర్ మాట్లాడుతూ అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని హామీనిచ్చి పదేండ్లు కావస్తున్నా. ఇప్పటికి అమలుకు నోచుకోలేదన్నారు. నగరంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా, ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు కబ్జా చేస్తున్నా పట్టించుకోవటం లేదన్నారు. పేదలు గతంలో మహీంద్రాహిల్స్‌లోని ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే పోలీసులతో ఆ గుడిసెలను తొలగించి కేసులు బనాయించినట్టు తెలిపారు. పేదలు గుడిసెలు వేసుకుంటే ఒక న్యాయం, అధికార పార్టీ నాయకులు, కబ్జాదారులు కబ్జా చేస్తే ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఇండ్లు కావాలని లక్షల మంది దరఖాస్తులు చేసుకుంటే గడిచిన తొమ్మిదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది 5వేల ఇండ్లు మాత్రమే అన్నారు. నగరంలో ఇప్పటివరకు 65 వేల ఇండ్లు నిర్మాణం పూర్తయి రెండేండ్లు గడుస్తున్నా వాటిని కేటాయించకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఇప్పటికైనా నగరంలోని అర్హులైన పేద ప్రజలందరికీ డబల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జీఓ 58 ప్రకారం ధరఖాస్తుదారులందరికి ఇల్లు రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలందరినీ సమీకరించి ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు కృష్ణ, మల్లేష్, రామకృష్ణ, బాలమణి విజయ్, రేణుక, పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన



నవతెలంగాణ-ఓయూ

తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట శనివారం కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని సూచించే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఓయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ కన్వీనర్ డాక్టర్ డి.ధర్మతేజ మాట్లాడుతూ రెండు నెలలుగా వివిధ రూపాల్లో తాము ఆందోళనా కార్యక్రమాలు చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా వెంటనే తమ రెగ్యులరైజ్‌పై ప్రకటన చేసి తగిన ప్రక్రియను ప్రారంభించాలనీ, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తరగతులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ వివిధ కళాశాలలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ అయోధ్య కవితారెడ్డి, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ దీకొండ తిరుపతి, డాక్టర్ విజయ్, డాక్టర్ మోడెం రవి, డాక్టర్ శంషుద్దీన్, డాక్టర్ ఆరూరి మహేందర్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే బీసీలపై దాడులకు ప్రోత్సాహం



నవతెలంగాణ-అడిక్‌మెట్

పరాజయం ముంగిట్లో ఉన్న ముఖ్యమంత్రి దానికి కారకులవుతున్న బీసీల పట్ల నైరాశ్యవేషాలతో దాడులను ప్రోత్సహించే ప్రవృతిని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. శనివారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై భౌతిక దాడులకు పాల్పడుతుందన్నారు. తమ నాయకులైన పాడి కౌశిక్ రెడ్డితో ముదిరాజ్‌లను భౌతికంగా, మానసికంగా దాడులకు దిగటం, తమ కుల నాయకులతో బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలుపై కుల దోషణకు దిగటం వంటి ఉదాహరణలు నిత్యాకత్యాలయ్యాయి అన్నారు. ప్రత్యామ్నాయ ప్రజా నాయకుడిగా ఎదుగుతున్న ఈటలపై ఈర్షద్వేషాలతో మట్టు పెట్టడానికి రూ.20 కోట్ల సుఫారీ ప్రయత్నం జరిగిందనీ, గతంలో ఇదే వర్గానికి చెందిన పాలమూరులో ప్రత్యామ్నాయ నాయకుడిగా ఎదిగిన ఎం.సత్యనారాయణ అలియాస్ ఎర్ర సత్యం మట్టు పెట్టిన ఉదంతరం అన్ని రాజకీయ పార్టీలోని ఒక ఆధిపత్య కులం, నాడు ఒకేరోజు రూ.37 లక్షల సుఫారీ ఇచ్చిన ఘటనలతో పోలి ఉందని తెలిపారు. లింగారావు అనే కేసీఆర్ అనుచరుడు శారద గౌడ్ పై గౌడ్లది అనే కుల దూషణకు దిగడం అధికార కులం అహంకారాన్ని పరాకాష్ట అని తెలిపారు. ఈ అంశంపై ప్రాథమిక సాక్షాదారులున్నా, సంబంధిత శాఖల్లో స్పష్టమైన ఫిర్యాదులున్నా ఈ ప్రభుత్వం కౌశిక్ రెడ్డిని, లింగారావును అరెస్టు చేయకపోవడం కనీస విచారణ జరగకపోవడం చూస్తే చట్టం తన పని తాను చేయడం లేదని ముఖ్యమంత్రి ఆలోచన విధానానికి బంది అయిపోయిందని తేట తెల్లమైందని తెలిపారు. సీఎం తన వైఖరి మార్చుకోకపోతే తీవ్ర పరిణామం ఎదురుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వేముల రామకృష్ణ, పాల్గొన్నారు.



ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ చేయాలి

- పెండింగ్ పీఆర్సీలను విడుదల చేయాలి
- ఆర్టీసీని లాభనష్టాలతో చూడకూడదు
- టీఎస్‌ఆర్టీసీ జేఏసీ డిమాండ్

నవతెలంగాణ-ముషీరాబాద్

ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణలు చేసి పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని విడుదల చేయాలని ఆర్టీసీ జేఏసీ చైర్మెన్ అశ్వద్ధామ రెడ్డి, కన్వీనర్ హనుమంతు ముదిరాజ్ కోరారు. టీఎస్‌ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా రవాణా వ్యవస్థను లాభనష్టాల కోణంలో చూడవద్దనీ, సామాజిక కోణంలో ఆలోచించి ఆర్టీసీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మూసివేసిన బస్సు డిపోలను పునరుద్ధరించి, ఆర్టీసీలో కార్మిక యూనియన్లను పునరుద్ధరించి గుర్తింపు సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో కొత్త బస్సులను కొనుగోలు చేసి కండక్టర్, డ్రైవర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికులను డిపోల్లో వివిధ రకాల టార్గెట్ల పేరుతో వేధింపులు మానుకోవాలనీ, గ్యారేజీలో అవుట్సోర్సింగ్, కాంటాక్ట్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులను రెగ్యులర్ ప్రతిపాదికన ఉద్యోగాల్లో నియమించాలన్నారు. ఈ సమావేశంలో జేఏసీ కో-కన్వీనర్లు ఎం.నరేందర్ (ఎన్ఎమ్‌యూ) ఎర్ర స్వామి (బీఎంఎస్), జి.అబ్రహం (ఎస్‌డబ్ల్యూయూ), సుద్దాల సురేష్ (బీడబ్ల్యూయూ), బి.యాదగిరి, పున్న హరికిషన్, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీం వర్తింపజేయాలి

- లేకపోతే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను వ్యతిరేకిస్తారు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-మెహిదీపట్నం

బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్దంచకపోతే వచ్చే ఎన్నికల్లో బీసీలు బీఆర్ఎస్‌ను వ్యతిరేకిస్తారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, పీజీ బీసీ విద్యార్థుల మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్ధరించాలనీ, రెండేండ్ల బీసీ విద్యార్థుల ఫీజుల బకాయిలు రూ.5వేల కోట్లు విడుదల చేయాలనీ, మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్, తహశీల్దార్, తదితరల ప్రభుత్వ కార్యాలయాల ముట్టడిలో భాగంగా వందలాది మంది విద్యార్థులు శనివారం రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బీసీ నాయకులు నీలా వెంకటేష్ నాయకత్వంలో మాసబ్ ట్యాంక్‌లోని తెలుగు సంక్షేమ భవనంను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 2008లో బీసీ సంక్షేమ సంఘం పోరాటం ఫలితంగా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం మంజూరు చేస్తూ జీవో 18ని జారీ చేసిందని గుర్తు చేశారు. ఈ పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ 2013 వరకు కొనసాగిందనీ, 2014లో ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీంకు పరిమితులు విధిస్తూ ఇంజినీరింగ్‌కు రూ. 35వేలు, మాత్రమే మంజూరు చేస్తామని ఇతర కోర్సులకు ఫీజుల చెల్లింపుకు పరిమితిని విధించిందని తెలిపారు. చాలా ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో ఫీజులను పెద్ద మొత్తంలో పెంచారనీ, పెంచిన ఫీజులు చెల్లించలేదక బీసీ విద్యార్థులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు చదువులు మానుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందనీ, మైనార్టీ ముస్లింలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ జీవో జారీ చేశారని కానీ బీసీలు ఉద్యమాలు చేస్తున్నా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తే ప్రభుత్వానికి అదనంగా రూ.150 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు కాదనీ, కానీ వేరే కులాలకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ కేవలం బీసీ విద్యార్థులకు మాత్రమే మంజూరు చేయకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రకటిస్తూ విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎర్ర సత్యం, సాయిగౌడ్, పగడాల సుధాకర్, చంద్రశేఖర్, భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలి


- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆమ్‌ఆద్మీ వినతి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని ఆమ్ ఆద్మీ రాష్ట్ర ఇన్‌చార్జి, కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ నాయకత్వంలో పార్టీ ప్రొఫెషనల్ కమిటీ కన్వీనర్ డాక్టర్ హరిచరణ్, కోర్ కమిటీ సభ్యులు బుర్రా రాము గౌడ్, మహమ్మద్ మాజీద్, డాక్టర్ పుట్టా పాండు రంగయ్య, అధికార ప్రతినిధులు తేజ, ప్రవీణ్, పార్టీ నాయకులు రాకేష్ సింగ్, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు రుద్రాక్ష మల్లేష్, విద్యార్థి నాయకులు మాలోతు సురేష్, విజయ్ తదితరులు కలిసి శనివారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆమె నివాసంలో రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యంగా బాసరలోని ట్రిపుల్ ఐటీ, రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్‌లో ఈ మధ్యకాలంలో వివిధ కారణాల వల్ల ఐదుగురు విద్యార్థులు మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఆందోళన వ్యక్తం చేసినట్టు గుర్తు చేశారు. విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలను మెరుగు పరుస్తూ ఆ కాలేజీలో సమస్యలపై విచారించి దోషులను కఠినంగా శిక్షించాలనీ, చనిపోయిన వారి కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరినట్టు తెలిపారు. రాష్ట్ర నిర్మాణానికి ఉన్నత విద్యా విద్యార్థులకు అందినప్పుడే సాధ్యమవుతుందనీ, అందుకు తెలంగాణలో విద్యకు కేటాయిస్తున్న బడ్జెట్ సరిపోదనీ, రాబోయే బడ్జెట్‌లో 20 శాతానికి విద్యా బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. మంత్రి ఈ విషయమై స్పందిస్తూ ట్రిపుల్ ఐటీలో ఉన్న సమస్యలపై ఇప్పటికే విచారణ జరిపిస్తున్నామనీ, విద్యార్థులకు మెరుగైన సేవలు అందించడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై బడ్జెట్ పెంచడానికి సానుకూలంగా ఉందనీ, ఈ విషయమై సీఎం కేసీఆర్‌తో చర్చిస్తామని తమ ప్రతినిధి బృందానికి హామీనిచ్చినట్లు వారు తెలిపారు.

వీఆర్‌ఏల పదోన్నతుల జీవో వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ)లను వారి వారి అర్హతలను బట్టి వివిధ ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం వీఆర్ఏల పదోన్నతులకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర చైర్మన్ ఆర్. విజయ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 22న ముగిసే లోపు వీఆర్ఏల సర్దుబాటు చేయాలని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర రైతు సమితి చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆదేశించినప్పటికీ జీవో విడుదల కాకపోవడంతో వీఆర్ఏలు పదోన్నతులకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలే అమలు కాకపోవడంతో వీఆర్ఏలు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారని తెలిపారు. వీఆర్ఏలకు న్యాయం జరగాలంటూ చేసిన సమ్మెలో 80 మంది మరణించారనీ, ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని వీఆర్ఏల పదోన్నతులకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాల శ్రీధర్ గౌడ్, నాయకులు నరసింహారావు, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, దాసరి వీరన్న లింగరాజు, చిరంజీవి, బాలయ్య, నూనె స్వామి, కూన రాజేందర్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

23 వసంతాలుగా పని చేస్తూనే ఉన్నారు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్‌లో 20 ఏండ్లు దాటిన సీనియర్ వైద్యులకు సన్మానం చేశారు. శనివారం బంజారాహిల్స్‌లోని హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా ఆస్పత్రి సీఈవో డాక్టర్ ఆర్వి ప్రభాకర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన ట్రస్ట్ బోర్డ్ మెంబర్, జేఎస్ఆర్ ప్రసాద్, అసోసియేట్ డైరెక్టర్, అకాడమిక్ అండ్ యాడ్ లైఫ్ డా.కల్పన రఘునాథ్, సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్టు డా.ఏ కె రాజు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.జంగయ్య, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్టు డా'రాజుగోపాల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా'కుసుమ కుమారిను సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా డా.టి ఎస్ రావు మాట్లాడుతూ తమ వద్దకు వచ్చిన పేషెంట్లకు వైద్యం ద్వారా నయం చేయకపోయినా వారికి భరోసా ఇచ్చి తాము సరైన వైద్యం అందించే దిశగా కృషి చేయాలని సూచించారు. నానాటికీ పెరుగుతున్న విజ్ఞానాన్ని అంది పుచ్చుకోవాలని చెబుతూ మానవతా విలువలను కాపాడుతూ వైద్యుని విశిష్టతను కాపాడాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. జేఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో వైద్య వృత్తి ఎంతో గొప్పదనే పేరుందనీ, ఇటీవల కాలంలో ఇలాంటి ఇతర వృత్తులు కూడా వైద్య వృత్తికి సమానంగా రాణిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా కొత్త ఆవిష్కరణల విషయంలో ఆయా వృత్తులతో సమానంగా పోటీ పడే సందర్భం ఏర్పడిందన్నారు. వైద్య వృత్తిలో జరుగుతున్న ఆవిష్కరణలు ఎంతో జాగ్రత్తగా చేయాల్సి ఉంటుందనీ, అది మానవాళికి మేలు చేసేలా ఉండాలని సూచించారు. వైద్యులు తమ పేషెంట్ల పట్ల ఆదరణలో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్, డా.ఫణి కోటేశ్వర రావు, సీనియర్ రేడియేషన్మెడికాల్ ఆంకాలజిస్టు డా. సెంథిల్ రాజప్ప ఇతర వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బి.జగన్మోహన్‌కు వైద్య శిరోమణి-2023 అవార్డు



నవతెలంగాణ-అంబర్‌పేట

మానవాళి మనుగడకు వైద్యుల సేవలు మరువలేనివనీ, తల్లిదండ్రులు ప్రాణం పోస్తే మరో పునర్జన్మ ప్రసాదించేది వైద్యులేనని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ న్యాయమూర్తి జస్టిస్ వామన్‌రావు అన్నారు. కాచిగూడ డివిజన్ పరిధిలోని బర్కత్‌పుర చౌరస్తాలోని జస్టిస్ కామన్‌రావు నివాసంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలు అందించి తదుపరి షాదన్ వైద్య కళాశాలలో ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి జగన్మోహన్ ముదిరాజ్‌కు వైద్య శిరోమణి 2023 అవార్డును శాలువా, పూలమాల, జ్ఞాపిక అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జస్టిస్ వామన్‌రావు మాట్లాడుతూ వైద్య వృత్తి డాక్టర్లకు వరం లాంటిదన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సౌత్ డైరెక్టర్ ప్రేమ్‌చంద్ మునోట్ జైన్ మాట్లాడుతూ వైద్యులు భారతీయ సంస్కృతిలో వైద్యో నారాయణో హరి అంటూ డాక్టర్లకు ఉన్నతమైన హెూదా ఇచ్చారన్నారు. ప్రముఖ యోగా ట్రైనర్ డైరెక్టర్ రామకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ వైద్యులు వైద్య వృత్తి విలువలు కాపాడేలా సేవలందిస్తూ రోగ రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ మురళీమోహన్ మాట్లాడుతూ 30 ఏండ్లుగా అంకిత భావంతో సేవాతత్వంతో పేదవారికి అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ జగన్మోహన్ సేవలను గుర్తించి ఈ ఏడాది తెలంగాణ నుంచి ఒక్కరికి అవార్డును ఎంపిక చేశామని తెలిపారు. ఈ సందర్భంగా లాల్ దర్వాజా మహంకాళి సింహ వాహిని మాజీ చైర్మన్ పోసాని సురేందర్ కుమార్ ముదిరాజ్, టీసీసీ కో-ఆర్డినేటర్లు రాజేందర్ ముదిరాజ్, కె.శ్యామ్ రావు, వైద్యాధికారులు, ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ బి.జగన్మోహన్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ బలోపేతం కోసం మొక్కులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

సీఎం కేసీఆర్ దేశ అభివృద్ధి కోసం స్థాపించిన బీఆర్ఎస్ (ఆంధ్రప్రదేశ్లో) ఏపీ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బలోపేతం కావాలన్న ఉద్దేశంతో తిరుపతికి చెందిన రాష్ట్ర నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు కల్లూరు బాలసుబ్రమణ్యం, బెల్లంకొండ సురేష్, జ్ఞానేశ్వరి, సాయి కుమార్, రాజేంద్ర తదితరులు అలిపిరి పాదాల మండపం వద్ద టెంకాయలు కొట్టి, పూజలు చేసి కేసీఆర్ తిరుగులేని శక్తిగా ఎదగాలని శనివారం ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు ఫిలింనగర్లోని మినీ టీటీడీ ఆలయంలో తెలంగాణలోని పలువురు నాయకులు టెంకాయలు కొట్టి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు.





భారతీయ సంస్కృతిలో హ్యాండ్ లూమ్‌కు ప్రత్యేకత : వర్ధమాన నటి తేజస్విని

- కళింగ కల్చరల్ హాలులో షురూ !

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ చేనేత, పట్టు వస్త్ర ప్రదర్శనను వర్ధమాన నటి తేజస్విని శనివారం ప్రారంభించి మాట్లాడారు. భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్‌లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నేటికీ వాటిపై వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగుతున్న ఈ ప్రదర్శనలో దేశంలోని 14 నగరాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

పేదల కోసం సేకరించిన భూములను వారికే పంచాలి



- సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సంఘ సంస్కర్త ఆచార్య వినోబా భావే భూమి లేని పేదల కోసం సేకరించిన భూములను పేదలకే పంచాలనీ, భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్ నగర్, ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ, భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా పోస్టర్‌ను సహచర నేతలతో కలసి ఎస్.ఛాయాదేవి ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో వందలాది ఎకరాల భూదాన్ భూములు ఎడతెగని ఆక్రమణలకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. భూదాన్ భూములు చాలా వరకు అనధికారిక ఆక్రమణలో ఉన్నాయనీ, రెవెన్యూ అధికారుల అండదండలతో కొంత మంది ఆక్రమణదారులు మోసపూరితంగా భూదాన్ భూములను తమకు అనుకూలంగా నమోదు చేసుకున్నారని తెలిపారు. ఆక్రమాలకు గురైన భూదాన్ భూములను ప్రభుత్వం గుర్తించి, స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఇది వరకే ప్రభుత్వ భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు ఇండ్ల పట్టాలిచ్చి మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు శివార్లలో వందలాది ఎకరాలు భూదాన్ భూములు ఉన్నాయనీ, వాటిలో ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలనీ, జీఓ 58, 59 ప్రకారం నగరంలోని మురికి వాడల్లో ఉన్న గుడిసెలను క్రమబద్ధీకరించి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇండ్ల పట్టాల మంజూరు కోసం ఈ నెల 6వ తేదీన హైదరాబాద్, ఇందిరాపార్క్ వద్ద వేలాది మంది పేదలతో ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పడాల నళిని, ఎం.నర్సింహ, బి.వెంకటేశం, ఆర్.శంకర్ నాయక్, నేర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, మామిడిచెట్ల వెంకటస్వామి, కౌన్సిల్ సభ్యులు కళ్యాణ్, సీపీఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ విద్యలో అగ్రగామి ఐఏఆర్ఈ

- ఆరు సంవత్సరాలుగా ఎన్ఐఆర్ఎఫ్ గుర్తింపు. నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు
- అనుభవజ్ఞులైన 350 మంది ఫ్యాకల్టీలో 150 మంది పీహెచ్‌డీ
- రూ. 29 లక్షల వేతన ప్యాకేజీ
- పలు విదేశీ యూనివర్సిటీలతో ఎంఓయూస్
- కళాశాల కౌన్సిలింగ్ కోడ్ IARE
- ఐఏఆర్ఈ అటానమస్ కళాశాల

నవతెలంగాణ-దుండిగల్

ఇంజినీరింగ్ విద్యలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కళాశాల అగ్రగామిగా నిలుస్తోంది. ఈ కళాశాలను దుండిగల్‌లో 2000 వ సంవత్సరంలో 16.72 ఎకరాల సువిశాలమైన ఆహ్లాదకరమైన ప్రదేశంలో స్థాపించారు. ఈ సంస్థ మారుతి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించాలన్న ఉద్దేశంతో సుదీర్ఘ అనుభవం కలిగిన ప్రముఖ పారిశ్రామికవేత్తల బృందం ఈ కళాశాలను స్థాపించింది. ఈ కళాశాల ఛైర్మెన్‌గా మర్రి రాజశేఖర్ రెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా సీహెచ్ సత్తిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ ట్రెజరర్‌గా బీ రాజేశ్వరరావు, ప్రిన్సిపల్‌గా డా. ఎల్‌వి. నరసింహ ప్రసాద్ కొనసాగు తున్నారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ విభాగంలో మొదటగా బీటెక్ ప్రోగ్రాంతో ప్రారంభించిన ఈ సంస్థ ఎంటెక్ తో పాటు బహుళ సాంకేతిక స్వయం ప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థగా ఎదిగింది. స్థాపించిన నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ విభాగంలో అద్భుత ఫలితాలు సాధిస్తుంది.



దా. ఎల్వి. నరసింహ ప్రసాద్ ప్రిన్సిపాల్

కళాశాలలో 5609 మంది స్టూడెంట్స్ విద్యను అభ్యసిస్తుండగా అనుభవజ్ఞులైన 350 మంది ఫ్యాకల్టీతో విద్యాబోధన అందిస్తున్నారు. అందులో 150 మంది పీహెచ్‌డీ ఫ్యాకల్టీ ఉండడం విశేషం. అలాగే ఇంకా 100 మంది పీహెచ్‌డీ చేస్తున్నారు. ఇక ప్రాంగణ నియామ కాల్లో రూ. 29 లక్షల ప్యాకేజీతో. ముందంజలో ఈ కళాశాల ఉంది. ఇక విద్యార్థుల సౌకర్యార్థం మహానగర నలుమూలల పలు ప్రాంతాల నుంచి రవాణా సౌకర్యం కల్పిస్తున్నారు.

ఈ సంవత్సరం కళాశాల అందిస్తున్న కోర్సులు

బీటెక్ కోర్సులు

సీఎస్ఈ, ఈఈఈ, ఈసీఈ, ఏరోనాటికల్ ఇంజనీరింగ్. మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కోర్సులు ఉన్నాయి.

ఎంటెక్ కోర్సులు...

ఏరోస్పేస్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్, సిఏడీ/ సీఏఎం, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయి. ఈ కళాశాలలో ఎంబీఏ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి.

కళాశాల గుర్తింపులు

ఆరు సంవత్సరాలుగా ఎన్ఐఆర్ఎఫ్ గుర్తింపు

నాక్ ఏ గ్రేడ్ గుర్తింపు

2023లో తెలంగాణ రాష్ట్రంలో ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాల ప్రకటించిన టాప్ ఆరు కళాశాలలో ఒకటిగా ఐఏఆర్ఈ కళాశాల గుర్తింపు పొందింది.

సీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ ఎక్సలెన్స్‌లో ఎనిమిది అవార్డులను సొంతం చేసుకుంది. ప్రతీ సంవత్సరం ఇంజనీరింగ్ కళాశాలలకు ప్రతిష్టాత్మకంగా అందజేసే అవార్డులను, సీఎస్ఐ హైదరాబాద్ ఆధ్వర్యంలో చాప్టర్ ఎక్సలెన్సీ అవార్డులను హైదరాబాద్ టీ హబ్‌లో ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఐఏఎస్ జయేష్ రంజన్, జేఎన్టీయూహెచ్ రిజిస్టర్ గోవర్ధన్ చేతుల మీదగా 8 అవార్డులను ఐఏఆర్ఈ కళాశాల పొందింది.

పలు విదేశీ యూనివర్సిటీలతో ఎంఓయూస్

యూనివర్సిటీ ఆఫ్ మలేషియా
నాని హ్యాంగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీ సింగపూర్
కింగ్ మాంగ్ కుట్స్ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తమిళనాడు
నథాన్ పెథాన్ రాజ్ పుట్ యూనివర్సిటీ. తమిళనాడు
సోధాన్ యూనివర్సిటీ యూఎస్ఏ
వియత్నా నేషనల్ యూనివర్సిటీ వియత్నమ్
ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బ్యాంక్ బ్యాంగ్ డన్ ఇండోనేషియా.తో ఒప్పందాలు

నాణ్యత ప్రమాణాలు

ఉన్నత చదువులతో చక్కని విలువలు కలిగిన ఫ్యాకల్టీతో విద్యార్థులకు విద్యనదించడం ద్వారా ఇక్కడ చదువుకున్న విద్యార్థులు చక్కటి అవకాశాలు చేజిక్కించుకుంటున్నారు. విద్యార్థుల అభివద్ధికి అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తున్నారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌తో పాటు సైన్స్ విభాగానికి చెందిన అన్ని రంగాలు ఉండడంతో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ రంగంలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందిస్తుంది. ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా పలు సంస్థల్లో స్థిరపడ్డారు.

విద్యావిధానానికి ప్రత్యేకం 'హితం'



అరుట్ల ప్రశాంత్, హితం కళాశాల ఛైర్మెన్

- అద్భుత విజయాలతో ఆకట్టుకున్న హితం
- స్వయం ప్రతిపత్తి(అటానమస్) కళాశాల
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్
- సృజనాత్మక, ప్రణాళికాబద్ధ విద్యా విధానంతో ముందుకు
- హితం కళాశాల ఎంసెట్ కోడ్ HITM

నవతెలంగాణ-సిటీబ్యూరో

హితం విద్యా సంస్థ విద్యార్థుల భవితవ్యానికి బాసటగా నిలుస్తోంది. మేడ్చల్ గౌడవెల్లిలో నెలకొల్పిన ఈ సంస్థ మెరుగైన, నాణ్యమైన విద్యను అందించడంలో మేటిగా నిలుస్తోంది. విద్యార్థుల విజయాలే తమ విజయంగా హితం యాజమాన్యం భావిస్తోంది. కేవలం విద్యార్థుల కెరీర్, ప్లేస్‌మెంట్స్‌తోపాటు లక్ష్యాల విషయంలో మొదటి సంవత్సరం నుండే డిజైన్ చేయబడితేనే అనుకున్న విజయాలు సాధ్యమని హితం నమ్ముతోంది. ఇంజనీరింగ్ విద్యా విధానంలో ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇక్కడ 'డూయింగ్ ఇంజనీరింగ్' విద్యా విధానం విద్యార్థులు అనుభవపూర్వక అభ్యాసన కార్యక్రమంగా కొనసాగుతోంది. ఎమర్జింగ్ టెక్నాలజీ కోర్సుల కోసం ఎమర్జింగ్ ఇనిస్టిట్యూషన్ హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (హితం) అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు కేంద్రంగా పనిచేస్తోంది. 2001 నుంచి విద్యార్థి కేంద్రీకృత అభ్యాస కార్యక్రమాలలో నిజమైన ఛాంపియన్‌గా నిలిచింది. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిస్తోంది. ఇంజనీరింగ్ విద్యకు దాని ప్రత్యేక ప్రాజెక్ట్-ఆధారిత విధానం తోడ్పడుతోంది. విద్యార్థులందరూ మొదటి సంవత్సరం నుండే పరిశ్రమలో ఇంటరాక్టివ్ విద్యను పొందుతారు. తద్వారా వారు తమ కలల 'కెరీర్' ను సాకారం చేసుకుంటారు. బీటెక్ ప్రధాన శాఖలతో పాటు, హితం కూడా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలలో ప్రత్యేక బీటెక్ కోర్సులను అందిస్తోంది. నిరంతర పరిశ్రమ భాగస్వామ్యాన్ని నిర్మించడంపై హితం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించింది. క్యాంపస్‌లో ఐబీఎం సాఫ్ట్‌వేర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ఇది రీకోడ్, కో క్యూబ్స్, ప్రోత్సాహక మైండ్స్, ఇన్ఫోమెరికా, టెక్ న్యూమెన్, ఎంటర్‌ప్రైజ్ మైండ్స్ మొదలైన వాటితో టై-అప్‌లను కలిగి ఉంది. ఇంజనీరింగ్‌లో మల్టీ డిసిప్లినరీ విధానాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాలు ఇప్పుడు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ- 2020తో అనుసంధానం చేశారు. హితం తన పాలకమండలిలో విద్యా రంగం నుండి అనేక మంది ప్రముఖులను కలిగి ఉంది. కాన్పూర్ మాజీ డైరెక్టర్, ఐఐటి ప్రొఫెసర్ సంజయ్ ధాండే అత్యున్నత ప్రమాణాలను ఏర్పాటు చేసిన ఛైర్మెన్ దూరదృష్టి నాయకత్వ బంధంతో హితం ఏఐ, ఎంఎల్, రోబోటిక్స్, ఐవో సైబర్ సెక్యూరిటీ డేటా సైన్స్‌లో అధునాతన అభ్యాస కేంద్రంగా ముందుకు దూసుకుపోతోంది. ఇది ఎన్‌బీ నుండి గుర్తింపు, న్యాక్ ద్వారా ఏ+ తో నాణ్యమైన విద్యకు గుర్తింపు పొందింది.

హితం అందిస్తున్న ఇంజనీరింగ్ పోగ్రామ్స్

సీఎస్ఈ (ఏఐ అండ్ ఎంఎల్)
సీఎస్ఈ డాటా సైన్స్
సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్

స్వయంప్రతిపత్తి కళాశాలగా..

హితం ఈ సంవత్సరం నుండి స్వయం ప్రతిపత్తి కళాశాలగా మారింది. న్యాక్ ద్వారా ఏ ప్లస్ గ్రేడ్ పొందింది. టైమ్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన టాప్ ఇంజనీరింగ్ కళాశాలల ర్యాంకుల్లో పదవస్థానంలో నిలిచింది. ఒక స్వయం ప్రతిపత్తి కళాశాలగా హితం తన పాఠ్యాంశాలను పరిశ్రమ-సంబంధిత పాఠ్యాంశాలకు ప్రాధాన్యతనిస్తోంది. నిపుణులైన అధ్యాపకులతో పాటు అనుబంధ అధ్యాపకులు అందించే స్పెషలైజేషన్‌లను పునర్వ్యవస్థీకరిస్తోంది. విద్యార్థుల పనితీరును నిరంతరం పర్యవేక్షించడానికి అసెస్‌మెంట్ మెట్రిక్స్ శాస్త్రీయంగా అభివృద్ధి చెందాయి. ఏఐటీఏఎల్ ఇన్నోవేషన్ ర్యాంకింగ్ 2020, మైక్రోసాఫ్ట్ ఇమాజిన్ కప్, ఏఐసీటీఈ లీలావతి అవార్డు, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ అవార్డు, గ్రీన్ బిల్డింగ్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ వంటి హితంతోపాటు దాని విద్యార్థులు గెలుచుకున్న అనేక పురస్కారాలు ఉన్నాయి.

సువిశాలమైన క్యాంపస్

ఇంజనీరింగ్ కళాశాల గ్రీన్ బిల్డింగ్‌తో సువిశాలమైన క్యాంపస్, ఒక ఐజీబీ సిల్వర్-రేటెడ్ గ్రీన్ బిల్డింగ్‌ని కలిగి ఉంది. ఇది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే విశాలమైన పచ్చని క్యాంపస్ మధ్య గంభీరంగా నిలుస్తోంది. అందమైన ల్యాండ్ స్కేప్ ఎలిమెంట్‌లతో కూడిన ప్రశాంతమైన సెట్టింగ్ విద్యార్థుల అభిజ్ఞా ఒత్తిడిని తగ్గిస్తుంది. హార్వర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఎడ్యుకేషన్, ఐఐఎం అహ్మదాబాద్, ఏఎస్‌సీఐ నుంచి ఎండీపీ లతో మెకానికల్ ఇంజనీర్, ఐఎస్‌బి యొక్క పూర్వ విద్యార్థి అయిననీ సంస్థ ఛైర్మెన్ అరుట్ల ప్రశాంత్ యొక్క విజన్‌కు, అభిరుచికి సాక్ష్యంగా నిలుస్తోంది. వారు భారత స్వాతంత్ర్య పోరాట కాలంనాటి నుంచి ఒక ప్రముఖ కుటుంబ వారసత్వానికి టార్చ్ బేరర్. హితంలో 'డూయింగ్ ఇంజనీరింగ్' కోసం వేగాన్ని సెట్ చేసే బోధనా శాస్త్రం హితంలో విద్యార్థులకు అందుబాటులో ఉంది. నాయకులుగా, సమస్య పరిష్కర్తలుగా మారడానికి ఇక్కడ శిక్షణ పొందుతారు. వారికి టీమ్ బిల్డింగ్, యాక్టివ్ లెర్నింగ్, ప్రాజెక్ట్-బేస్డ్ డిజైన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇస్తారు. ఇది ఐవోటీ, ఏఐ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సీవోఈ ని కలిగి ఉంటుంది. హితం ఎక్స్‌ప్లోర్ పేరిట జీసీపీఎస్‌ఫీ,ఈపీసీఎస్, ఈడబ్ల్యుబి, యుబిఏ అనేక ఇతర కార్యక్రమాలు క్యాంపస్‌లో ఉన్నాయి. విద్యార్థులతో వారి కెరీర్‌ను రూపొందించడంలో దగ్గరగా పనిచేస్తుంది. విద్యార్థుల వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించడంతోపాలు వారి ఉపాధి నైపుణ్యాలను మెరుగుపరచడం, మార్గనిర్దేశం చేయడంతో ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం వరకు సీడీసీ నిజమైన గురువు సమర్థవంతమైన పాత్ర పోషిస్తుంది. మరిన్ని వివరాల కోసం www.hitam.org, కాల్ / వాట్సాప్: 9248711150, 9248711151 సంప్రదించాలి.

ఇంజనీరింగ్‌లో మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ప్రభంజనం

- ఎన్‌బీఏ అండ్ న్యాక్ 'ఎ' గ్రేడ్ గుర్తింపు పొందిన కాలేజీ
- సువిశాలమైన 52 ఎకరాల క్యాంపస్
- ప్రాంగణ నియామకాల్లోనూ ముందంజ
- వేతన ప్యాకేజీ రూ. 58 లక్షల వరకు..
- ఉన్నత విద్యనందించడమే లక్ష్యంగా ఏర్పాటు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి ఇంజనీరింగ్ విద్యా బోధనలో మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రభంజనం సృష్టిస్తోంది. 52 ఎకరాల స్థలంలో సువిశాలమైన క్యాంపస్‌తో, అత్యాధునిక సదుపాయాలతో విద్యార్థులకు అనుకూలమైన వాతావరణంతో ఆకట్టుకుంటోంది. గ్రేటర్ హైదరాబాద్ దుండిగల్ దగ్గరలో ప్రముఖ మర్రి లక్ష్మణ్ రెడ్డి కళాశాల విద్యార్థులు సుమారు 6 వేలకుపైగా ఉద్యోగాలు పొందారు. ఈ కళాశాల విద్యార్థులు రూ. 58 లక్షల ప్యాకేజీతో ప్లేస్‌మెంట్స్ దక్కించుకున్నారు. ఇక కాలేజీలో వివిధ క్రీడలు ఆడుకునేందుకు విశాలమైన ఆటస్థలాలు, రవాణా సౌకర్యం, వైద్య సదుపాయం, పార్కింగ్, జిమ్, ఇండోర్ గేమ్స్, క్రికెట్ స్టేడియం ఉన్నాయి. ప్రతియేటా పలు సాంస్కృతిక కార్యక్రమాలను సైతం కళాశాల నిర్వహిస్తోంది. ఇటీవల ప్రపంచస్థాయి కామన్‌వెల్త్ బాక్సింగ్ క్రీడల్లో రెండుసార్లు వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన గోల్డ్ మెడలిస్ట్ నిఖత్ జరీన్ ఈ కళాశాల స్టూడెంట్ కావడం విశేషం.

కోర్సుల వివరాలు ఇలా..

బీటెక్‌లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్(ఏరో), సివిల్, సీఎస్ఈ(డేటా సైన్స్), ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సీఎస్ఈ(సెబర్ సెక్యూరిటీ) ఉన్నాయి. వీటితో పాటు ఎంటెక్ కోర్సుల్లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్, క్యాడ్/క్యామ్, సీఎస్ఈ, డిజిటల్ సిస్టమ్స్ అండ్ కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్, ఈఎస్, ఎస్ఈ, టీఈతో పాటు ఫార్మా ఎంబీఏ కోర్సులను అందిస్తోంది.



మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఛైర్మెన్, ఎంఎల్ఆర్‌జీఐ

విద్యావేత్త, వెటరన్ ఇంటర్నేషనల్ అథ్లెటిక్ మర్రి లక్ష్మణ్ రెడ్డి 2005లో 'ఎంఎల్ ఆర్ఐటీ' (యూజీసీ, అటానమస్), 2009లో మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఐటీఎం(ఎన్‌బీఏ, న్యాక్ 'ఏ' గ్రేడ్), 2007లో ఎంఎల్ఆర్ఐపీను స్థాపించారు. 19 ఏండ్లుగా విద్యార్థులకు స్కూల్, కాలేజీ స్థాయిలో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అంచెలంచెలుగా ఇంజనీ రింగ్ విద్యా బోధనలో తనదైన ముద్ర వేసుకుని ఎంఎల్ఆర్ఐటీ ప్రఖ్యాతిగాం చింది. నాణ్యమైన ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా యాజమాన్యం నిరంతరం పనిచేస్తోంది. నిష్టాతులైన ఫ్యాకల్టీలతో నాణ్యమైన విద్యా బోధన కొనసాగిస్తూ.. ఆయా కోర్సుల వారీగా ల్యాబ్‌లను సువిశాలంగా ఏర్పాటు చేసింది. అంతేగాక ఎంఎల్ఆర్ఐటీ ప్రారంభమైన తొలి ఏడాది నుంచి విద్యార్థులకు వందల సంఖ్యలో ప్రాంగణ నియామకాలను అందించి రికార్డు సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బడా కంపెనీలు ప్రతి ఏటా క్యాంపస్ నియామకాల కోసం ఎంఎల్ఆర్ఐటీఎం క్యాంపస్‌కు క్యూ కడుతున్నాయి. గత కొన్నేండ్లుగా పలు కార్పొరేట్ కంపెనీల్లో

ప్రాంగణ నియామకాల్లో ముందంజ

మర్రి లక్ష్మణ్ రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఏర్పాటు చేసిన అనతికాలంలోనే ప్రాంగణ నియామకాల్లో ముందు వరుసలో నిలుస్తూ వస్తోంది. ప్రతియేటా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సాధించడంలో మెరుగువుతూనే ఉంది. ఏటా నిర్వహించే ప్రాంగణ మౌఖిక పరీక్షలో మర్రి లక్ష్మణ్ రెడ్డి కళాశాల విద్యార్థులు 1250కుపైగా ఉద్యోగాలు సాధిస్తున్నారు. దేశ విదేశాల్లో నెలకొన్న బడా కంపెనీల్లో వేలాది మంది మర్రి లక్ష్మణ్ రెడ్డి విద్యార్థులు పనిచేస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యలో ప్రతీ సంవత్సరం రారాజుగా నిలువడంలో సంస్థ వ్యవస్థాపకులు, ఛైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, కార్యదర్శి మర్రి రాజశేఖర్ రెడ్డి, సెక్రటరీగా మర్రి శ్రేయారెడ్డి కీలకంగా వ్యవహరించడంతో పాటు డాక్టర్ కె. శ్రీనివాస్‌రావు (ప్రిన్సిపాల్, ఎంఎల్ఆర్ఐటీ), డాక్టర్ కె.వెంకటేశ్వర రెడ్డి (ప్రినిపాల్, మర్రిలక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేనేజేమెంట్), డాక్టర్ ఎన్. జ్యోతి (ప్రిన్సిపాల్, ఎంఎల్ఆర్ఐపీ) కాలేజీని ముందంజలో నిలుపడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారు.

ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా మెట్రోలో రాయితీతో కూడిన పాసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రోలో విద్యార్థులకు రాయితీతో కూడిన పాసులు మంజూరు చేస్తున్నట్టు సంస్థ ఛైర్మెన్ ప్రకటనను ఎస్ఎఫ్ఐ స్వాగతిస్తుందని. ఈ రాయితీ పాసులు ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమే అని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు లెనిన్ గువేరా, కె.అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మెట్రో రైల్ నందు పాసులు జారీ చేయాలని ఎస్ఎఫ్ఐ గత సంవత్సరం కాలంగా ఆందోళన చేపట్టిందన్నారు. సంతకాలు సేకరణ, స్టేషన్స్ ముందు ఆందోళనలు, ధర్నాలు మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డికి సంతకాల సేకరణ వివరాలు అందించడం జరిగిందని తెలిపారు. దీని ఫలితంగా ఈ నిర్ణయం జరిగిందన్నారు. 1998 తర్వాత పుట్టిన విద్యార్థులకే వర్తింపజేస్తున్నట్లు తెలిపారని ,అలా కాకుండా విద్యార్థి ఐ.డి. కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రాయితీలు కల్పించాలని కోరారు. అలాగే 9 నెలల కాలానికి మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. కానీ పూర్తి సంవత్సరం రాయితీ కల్పించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. 10% మాత్రమే కాకుండా ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న వారికి ఉచితంగా పాసులు జారీ చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతోందని పేర్కొన్నారు.



సీసీ రోడ్లతో... అద్దంలా కార్పొరేషన్

మేయర్ మేకల కావ్య.

నవతెలంగాణ-జవహర్ నగర్

కార్పొరేషన్ అంతటా సీసీ రోడ్లతో అదంలా మెరుస్తుందని,గతంలో అభివృద్ధికి నోచుకోని జవహర్ నగర్... నేడు ప్రగతి పనులతో నెంబర్ వన్ గా నిలుస్తుందని మేయర్ మేకల కావ్య అన్నారు. శనివారం కార్పొరేషన్ లోని 15వ డివిజన్ ఆనందనగర్ కాలనీలో అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ జవహర్ నగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ... మంత్రి మల్లారెడ్డి సహకారంతో మోడల్ సీటిగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, జిల్లా నాయకుడు మేకల అయ్యప్ప, డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం, నాయకులు మతీన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అన్ని కాలనీలలో మెరుగైన నీటి సరఫరాకు చర్యలు

- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ -నేరేడ్ మెట్

అన్ని కాలనీలలో మెరుగైన నీటి సరఫరాకు తగిన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన 133 మచ్చ బొల్లారం డివిజన్ సా యి బృందావన్ కాలనీ లోని వెంకన్న నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన, స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్ తో కలిసి మంచినీటి సరఫరాను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు మాట్లాడుతూ.. అన్ని కాలనీలకు మౌలిక వసతులు కల్పనకు పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. అలాగే అన్ని కాలనీలకు మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి, రాజశేఖర్, ఓంకార్, రామ్, రతన్ రెడ్డి, ఓంకార్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, నారాయణ రెడ్డి, సులోచన, సరిత, రమేష్, జలమండలి డీజీఎం సాంబయ్య, మేనేజర్ సుజయ్ కిషోర్, శానిటేషన్ విభాగం అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు





శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో శనివారం లలిత పారాయణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి లలితా పారాయణం అధ్యక్షురాలు కోషికే రాజశ్రీ, హిమబిందు, శివరంజని మాట్లాడుతూ లలిత పారాయణం ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా భక్తుల సహకారాలతో లలిత పారాయణం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే లలితా పారాయణం సభ్యులు కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించాలని ఆమె తెలిపారు

నవతెలంగాణ-బేగంపేట



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ మల్లారెడ్డి యూనివర్సిటీ

- ఆహ్లాదకర వాతావరణంలో సువిశాలమైన క్యాంపస్
- ఉపాధి అవకాశాల మార్గంగా మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మల్లారెడ్డి యూనివర్సిటీ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది.

విజ్ఞానానికి, వికాసానికి, ఉపాధి అవకాశాలకు బంగారు బాటలు వేస్తూ ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతోంది. మల్లారెడ్డి యూనివర్సిటీ. ఇంజినీరింగ్ విద్యా బోధనలో 34 ఏండ్ల అనుభవం కలిగి మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిటూషన్స్ 32 విద్యా సంస్థలతో అపారమైన అవకాశాల నెలవుగా మారింది. విద్యార్థుల భవితకు భరోసాగా నిలుస్తోంది.

2020లో స్థాపించిన మల్లారెడ్డి యూనివర్సిటీలో గత సంవత్సరం 4 వేల అడ్మిషన్స్ జరగగా, ఈసారి అడ్మిషన్స్ 5 వేలకు పెరగనున్నాయి. తాజాగా యూనివర్సిటీ యూజీసీ అప్‌గ్రేడ్ అయింది. పేద విద్యార్థులకు విద్యను అందించాలన్న ఉద్దేశంతో అతి తక్కువ ఫీజులతో ఇంజినీరింగ్ విద్యను అందిస్తున్నామని మల్లారెడ్డి యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ వి.ఎస్.కె. రెడ్డి, సెక్రెటరీ సీహెచ్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరంలో, బహదూర్‌పల్లి మైసమ్మగూడలో ఉన్న ఈ కాలేజీలో అత్యాధునిక సదుపాయాలతో ఇంజనీరింగ్, బీఎస్సీ, బీటెక్, బీకాం, బీబీఏ, ఎంబీఏ కోర్సులను మల్లారెడ్డి యూనివర్సిటీలో అందిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో, కూకట్‌పల్లి నుంచి 13 కిలోమీటర్ల చేరువలో మైసమ్మగూడలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ క్యాంపస్ ఉంది. యూనివర్సిటీ చాన్స్‌లర్‌గా సీహెచ్ కల్పన, వైస్ చాన్స్‌లర్‌గా వి.ఎస్.కె. రెడ్డి ఉన్నారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఎన్నో విభిన్న కోర్సులను బోధిస్తున్నారు. ఎంఆర్‌జీఐ సంస్థ దాదాపు మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో, ప్రత్యేకించి ఇంజనీరింగ్‌లో నిపుణులైన విద్యార్థులను ఆయా పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు అందించగలిగింది. వర్సిటీ వ్యవస్థాపకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తమ సంస్థ విజయానికి కారణాలు తెలుపుతూ.. నిష్ణాతులైన ఫ్యాకల్టీలు తమ సంస్థలో ఉన్నారని, విజ్ఞాన దాయక, సృజనాత్మక విద్యా బోధనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అంతేగాక 400 ఎకరాల సువిశాలమైన ఎకో ఫ్రెండ్లీ అధునాతన క్యాంపస్, అహ్లాదకరమైన వాతావరణం, అన్ని వసతులు కలిగిన ప్రయోగశాలలు, వివిధ క్రీడలు ఆడుకునేందుకు విశాలమైన ఆట స్థలం, హాస్టల్ సౌకర్యంతో పాటు రెండు వందలకుపైగా బస్సులు ఉన్నాయి. వైఫై సౌకర్యం ఉంది. ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సెల్, బ్యాంక్ ఏటీఎంలు, వైద్య సదుపాయం, విద్యార్థుల కోసం పర్సనాలిటీ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్, డిజిటల్ లైబ్రరీతో పాటు ప్రతి తరగతి గదిలోనూ ఆడియో విజువల్స్ అందుబాటులో ఉంచామని వెల్లడించారు. అలాగే ఈ సంస్థ మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందిస్తోంది.



చామకూర మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డి యూనివర్సిటీ సెక్రటరీ

స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్

బీటెక్ కోర్సులు

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్, డాటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, వీఆర్ అండ్ ఏఆర్ ఐటీ,ఈసీఈ

ఎంటెక్ కోర్సులు

కంప్యూటర్ సైన్స్, ఎంబెడడ్ సిస్టమ్స్, బిగ్ డేటా అనాలటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, మిషన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్, పీహెచ్‌డీ ప్రోగ్రాంలు

బీఎస్సీ (హానర్స్)

అగ్రికల్చర్, బీఎస్సీ ఆర్టికల్చర్, బీఎస్సీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ

ఎమ్మెస్సీ అగ్రికల్చర్

జెనటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్, అగ్రోనమీ, ఎంటమాలజీ, ప్లాంట్ పాతాలజీ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్, హార్టికల్చర్, ఫుడ్ సైన్స్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్

జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కోర్సులు

బీటెక్‌లో సివిల్, ఈఈఈ, ఈసీఈ, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఐటీ, మైనింగ్ ఇంజినీరింగ్ కోర్సులు ఉన్నాయి. వీటితోపాటు ఎంటెక్ కోర్సుల్లో ఈసీఈ, ఎంబీడెడ్ సిస్టమ్స్, వీఎల్ఎస్ఐ డిజైన్స్, వైర్‌లెస్ అండ్ మొబైల్ కమ్యూనికేషన్స్, ఇంజినీరింగ్, ఎంబీఏ కోర్సులతో పాటు బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఫార్మాడీ(పీబీ) కోర్సులు, ఎంబీబీఎస్, బీడీఎస్ కూడా ఉన్నాయి. వీటికి తోడు బీఎస్సీ హానర్స్, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ సైన్సెస్ కోర్సులను ఈ సంవత్సరం ప్రవేశపెట్టింది.

అనుబంధ సంస్థలు

మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్ (ఎంజీఆర్ఐ)లో 16 అనుబంధ సంస్థలు ఉన్నాయి. వీటిలో మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్(అటానమస్), మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్, మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, మల్లారెడ్డి మెడికల్ సైన్సెస్, మల్లారెడ్డి డెంటల్ కాలేజీలు ఉన్నాయి.

50 వేలకుపైగా విద్యార్థులు

మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్‌లో 32 విద్యాసంస్థల్లో 50 వేలకుపైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అనుభవం కలిగిన 10 వేల మంది ఫ్యాకల్టీలు ఉన్నారు. ప్రతియేటా 12 వేల మంది విద్యార్థులు క్యాంపస్ నియామకాల్లో ఎంపికవుతున్నారు.

అకాడెమీ ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్

విప్రో, టెక్‌మహీంద్రా, కోడ్ తంత్ర, ఐసీటీ అకాడెమీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, నాస్కామ్, ఐఈఈఈ, సియాంట్, ఇక్రిసాట్, హెచ్‌సీఎల్, జెన్‌పాక్ట్, డీలైట్, హుందాయ్, సీజీఐ, త్రిపుర, కాగ్నిజెంట్, కోర్సెరా వంటి ప్రముఖ కంపెనీలు క్యాంపస్ నియామకాల కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

మేనేజ్‌మెంట్

మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్‌కు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి వ్యవస్థాపక చైర్మెన్‌గా ఉన్నారు. సెక్రటరీగా సీహెచ్ మహేందర్‌రెడ్డి, చైర్మెన్‌గా భద్రారెడ్డి ఉన్నారు.

ఇంజనీరింగ్ విద్యలో సెయింట్ పీటర్స్ టాప్

- యూజీసీ అటానమస్‌గా గుర్తింపు
- వన్ ఆఫ్ ది టాప్ రేటేడ్ ఇంజనీరింగ్ కాలేజీ
- సెయింట్ పీటర్స్ ఎంసెట్ కోడ్ SPEC
- ప్లేస్‌మెంట్ పొందిన విద్యార్థులకు రూ. 11 లక్షల వరకు వేతన ప్యాకేజీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల ఇంజనీరింగ్ విద్యలో అగ్రగామిగా నిలుస్తూ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. దూలపల్లి మైసమ్మగూడలో ఈ క్యాంపస్ ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థుల ఉజ్వల భవితకు కేరాఫ్‌గా నిలుస్తోంది. మై అలాగే కళాశాల యూజీసీ అటానమస్ కళాశాలగా అవతరించింది. ఈ కళాశాలకు సెక్రటరీగా టి.వి. రెడ్డి వ్యవహరిస్తున్నారు. కార్పొరేట్ ప్రపంచానికి అనుగుణంగా అవకాశాలు కల్పనకు మార్గంగా నిలుస్తోంది. హైలీ క్వాలిఫైడ్ అండ్ ఎక్స్‌పీరియన్స్ ఫ్యాకల్టీ ఉన్నారు. వైఫై సౌకర్యం, ఆధునిక సాంకేతికతకు నిలయంగా ఉంది. ప్రపంచవ్యాప్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. డిజిటలైజ్డ్ క్లాస్ రూమ్‌లు, లైబ్రరీ ఉన్నాయి. ఆర్అండ్‌డీ ఇంక్యుబేషన్ సెంటర్ ఉంది. ఈ కళాశాల ఎన్‌బీఏ, న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు పొందింది. 80 కేవీ సోలార్ ప్లాంట్ సౌకర్యం కలిగి ఉంది. కాగా ప్లేస్ మెంట్ పొందిన విద్యార్థులు రూ.8 లక్షలు మొదలు రూ. 11 లక్షల వరకు వేతనాలు పొందుతున్నారు.

కళాశాల అందిస్తున్న కోర్సులు

బీటెక్

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సీఎస్ఈ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ సీఎస్ఈ(డేటా సైన్స్), సివిల్ ఇంజనీరింగ్, సీఎస్ఈ(సైబర్ సెక్యూరిటీ) ,

ఎంటెక్

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్



కీసర ఎంపీపీ వినూత్న రెడ్డిని సన్మానించిన సర్పంచ్‌లు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసర మండల నూతన ఎంపీపీగా వినూత్న రెడ్డిని మండల సర్పంచ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తిమ్మాయపల్లి సర్పంచ్ పెంటెయ్య, గోధుమకుంట సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి, కరీంగూడ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నర్సంపల్లి సర్పంచ్ సానాలా సత్తెమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు షూస్ పంపిణీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సేవా భారతి పర్యవేక్షణలో నడుస్తున్న రామకృ ష్ణాపురం లో వున్న సంచార జాతులకు చెందిన, మూగ పిల్లల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు శనివా రం 'షూస్'ను స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లా డుతూ... నేరెడ్ మెట్ జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో చదువుకుంటున్న సంచార జాతి పిల్లలకు ఇక ముందు కూడా తన వంతు సహాయ సహకారం అంద చేస్తానని చెప్పారు. కాకతీయ నగర్ కు చెందిన శివరామ ప్రసాద్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో వసతి గృహం నిర్వాహకులు మహేష్, రవీంద్రనాథ్, కేదార్ శంకర్, రామకృష్ణ రాజు, బిజెపి డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల సాకారం చేసిన ప్రభుత్వం



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఖబరస్థాన్ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-బేగంపేట్

ఖబరస్థాన్‌ను నిర్మించాలన్న దశాబ్దాల కల ను తెలంగాణ ప్రభుత్వం సాకారం చేసిందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం బేగంపేట లోని ఓల్డ్ కష్టమ్ బస్తీలో ప్రభుత్వం కేటాయించిన 2 ఎకరాల స్థలంలో రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఖబరస్థాన్ నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ముందుగా మంత్రికి బస్తీ వాసులు డప్పు చప్పుళ్ళు, బాణసంచా తో ఘన స్వాగతం పలికారు. తాము ఎన్నో సంవత్సరాల నుంచి పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపేలా కృషి చేసిన మంత్రికి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక మనిషి మరణిస్తే ఖననం చేసేందుకు స్థలం లేకపోవడం అత్యంత దయనీయం అన్నారు. అనేక సందర్భాలలో మతదేహాలతో రోడ్లపై కి వచ్చి ఆందోళనలు చేపట్టిన సందర్భాలను మంత్రి వివరించారు. 50 సంవత్సరాల నుంచి ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను ఖబరస్థాన్ కు స్థలం కేటాయించాలని కోరుతూ వచ్చారని, ఏ ప్రభుత్వం కూడా స్పందించలేదని చెప్పారు. ఇక్కడ ఉన్న పరిస్థితులను ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ల దష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఓల్డ్ కష్టమ్ బస్తీలో స్థలం కేటాయించి నిర్మాణం కోసం రూ. 3 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వివరించారు. అవసరమైతే అదనంగా ఇంకా నిధులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఖబరస్తాన్ ను ఏర్పాటు చేయకుండా కొందరు అడ్డుకునే ప్రయత్నాలు చేశారని పేర్కొన్నారు. ఇదే ఓల్డ్ కష్టమ్ బస్తీలో రైల్వే పట్టాలను దాటుతూ అనేకమంది మరణించారని పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మించి ఈ ప్రాంత ప్రజల సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో అన్ని రోడ్ల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి ఓల్డ్ కష్టమ్ బస్తీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ సి జి ఎం ప్రభు, బస్తీ వాసులు సలీం ఖాన్, అఖిల్, వాహిద్, నవాబ్, అబ్బాస్, ఆరీఫ్, బి ఆర్ ఎస్ నాయకులు శ్రీహరి, నరేందర్ రావు, శేఖర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహేష్ బ్యాంక్‌కు ఆర్‌బీఐ షాక్

- సైబర్ భద్రతపై నిర్లక్ష్యం వహించారని భారీ జరిమానా

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఖతాదారుల డబ్బుల విషయంతో నిర్లక్ష్యం వహించడంతోపాటు ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించారంటూ 'ఏపీ మహేష్ కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్'కు ఆర్‌బీఐ జరిమానా విధించింది. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఏపీ మహేష్ అర్బన్ కోపరేటీవ్ బ్యాంకుకు సైబర్ భద్రతను నిర్లక్ష్యం చేసినందుకుగానూ రూ.65లక్షల జరిమానాను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది జనవరి 24న మహేష్ బ్యాంక్ సర్వర్‌ను సైబర్ నేరగాల్లు హ్యాక్ చేసిన విషయం తెలిసిందే. ఖాతాదారులకు సంబంధించి రూ.12.48 కోట్లను వివిధ ఖాతాల నుంచి నైజీరియన్ సైబర్ నేరస్తులు బదిలీ చేసుకున్నారు. బ్యాంక్ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ భద్రతను పూర్తిగా గాలికొదిలేసినట్టు సైబర్ క్రైం పోలీసులు విచారణలో తేల్చారు. సైబర్ నేరగాళ్ల బ్యాంకు సిబ్బందికి ఫిషింగ్ మెయిళ్లు పంపించి సర్వర్‌లోకి చొరబడినట్టు గుర్తించారు. ఇదే విషయాన్ని ఆర్బీఐ గవర్నర్ దృష్టికి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తీసుకెళ్లారు. ప్రజల సొమ్మును జాగ్రత్తగా ఉంచాల్సిన బ్యాంక్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని, ఆ బ్యాంక్ లైసెన్స్‌ను రద్దు చేయాలని సూచించారు. ఈ క్రమంలో మహేష్ బ్యాంకుకు జరిమానా విధించారు. సైబర్ భద్రత లోపాల కారణంగా ఆర్బీఐ జరిమానా విధించడం దేశంలోనే ఇదే తొలిసారి అని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.



బండరాయితో మోదీ దారుణ హత్య

- నిందితుడికి జీవిత ఖైదు

నవతెలంగాణ-సిటీబ్యూరో



నిందితుడు మహ్మద్ ఖదీర్

బండరాయితో మోదీ ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. శనివారం హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల మేరకు బీదర్‌కు చెందిన మహ్మద్ ఖదీర్ బోరబండలో ఓ హూటల్ లో పనిచేసేవాడు. నాంపల్లికి చెందిన ముబారక్ అలీతో గొడవలున్నాయి. దాంతో కక్షపెంచుకున్న మహ్మద్ ఖదీర్ ముబారక్‌ను ఎలాగైనా అడ్డుతొలిగించుకోవాలని అదును కోసం ఎదురు చూస్తున్నాడు. ఇదిలావుండగా డిసెంబర్ 30, 2019లో ముబారక్ అలీ బజార్‌ఘాట్‌లోని ఓ టైలర్ దుకాణం ముందు నిద్రిస్తున్న విషయాన్ని తెలుసుకున్నాడు. గాఢ నిద్రలో ఉన్న ముబారాక్ తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేసిన ఖదీర్ అక్కడి నుంచి పరారయ్యాడు. టైలర్ దుకాణం యజమాని సమాచారం మేరకు నాంపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ముబారక్ అలీ మృతి చెందినట్టు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదుచేసి విచారణ చేపట్టిన అప్పటి ఇన్‌స్పెక్టర్ ఎండీ ఖలీల్ పాషా.. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాడు. అప్పటి నుంచి నాల్గొవ ఎంఎస్‌ఐ కోర్టులో విచారణ కొనసాగుతోంది. అయితే తాజాగా ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజునాయక్ అన్ని సాక్ష్యాలను సేకరించి కోర్టులో సమర్పించడంతో పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి యావజీవ శిక్షను విధించారు. నిందితుడికి శిక్షపడే విధంగా అన్ని సాక్ష్యాలను సేకరించిన ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ తోపాటు ఎస్ఐ సుధీర్‌ను నాంపల్లి పోలీసులను సీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా అభినందించారు.

జలమండలి మేనేజర్‌తో కలిసి కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ ఉప్పలమ్మ గుడి వెనకాల కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ జలమండలి మేనేజర్ నవీన్ తో కలిసి డివిజన్‌లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రయినేజీ అవుట్ లెట్ సమస్య పరిష్కరించాలని, డ్రయినేజీ ఓవర్ ఫ్లో అవుతుందని సమస్య పరిష్కరించాలని కార్పొరేటర్ ను కోరారు అనంతరం సీసీ రోడ్డు వేయాలని స్ట్రీట్ లైట్స్ కావాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ కుమార్ స్పందిస్తూ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సంపత్ రావు,కిషోర్,కాలని వాసులు సూర్యప్రకాష్ రెడ్డి,బాలాజీ,మహావీర్ రెడ్డి, అంజనేయులు, భాస్కర్, వెన్సెంట్ పాల్,రోజ రమణి,విజయ లక్ష్మి, శ్రీహెణి,తదితరులు పాల్గొన్నారు,



మహేంద్ర హిల్స్ ఢిల్లీ స్కూల్లో ఇన్వెస్టిచర్ వేడుకలు

నవతెలంగాణ-కంటోన్మెంట్



విద్యార్థులకు క్రమశిక్షణ, సేవా కార్యక్రమాల విలువలను విజ్ఞాన వ్యాప్తి చేయడంలో తమ పాఠశాల ఎనలేని కృషి చేస్తోందని ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ మల్కా కొమరయ్య అన్నారు. శనివారం మహేంద్రహిల్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో పాఠశాల 20వ వార్షికోత్సవా ఇన్వెస్టిచర్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్మెంట్ కల్నల్ సింగ్, అర్జున గ్రహీత, ప్రపంచ స్కేటింగ్ ఛాంపియన్ అనూప్ కుమార్ యామా విచ్చేసి ప్రారంభించారు ముఖ్య అతిథులకు ప్రధానోపాధ్యాయురాలు నందిత సుంకర, వైస్ ప్రిన్సిపాల్ సుధ సాదరంగా ఆహ్వానం పలుకగ చైర్మెన్ కొమురయ్య మాట్లాడారు.. దేశంలోనే అగ్రగామి విద్యా సంస్థగా తీర్చిదిద్దాలని, నాణ్యమైన విద్యను అందించేందుకు మరింత కృషి చేస్తున్నామన్నారు. విధులను నిర్వర్తించడంలో విద్యార్థులు నిష్పాక్షికంగా, నిజాయితీగా వ్యవహరించాలని ముఖ్య అతిథి హార్తి సింగ్ తెలిపారు. అనంతరం నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థులు పలు ఆటలు, పాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్మెంట్ కల్నల్ సింగ్, అర్జున గ్రహీత, ప్రపంచ స్కేటింగ్ ఛాంపియన్ అనూప్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నందిత సుంకర, వైస్ ప్రిన్సిపాల్ సుధ, పిఆర్వో కరీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచండి.. పర్యావరణాన్ని కాపాడండి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మొక్కలు పెంచండి...పర్యావరణాన్ని కాపాడండి అంటూ సర్పంచ్ లు ప్రజలను కోరారు. మండలం లోని గోధుమకుంటా ,కరింగుడా గ్రామలల్లో సర్పంచ్ అకిటి మహేందర్ రెడ్డి , కౌకుంట్ల గోపాల్ రెడ్డి లు ఇంటింటికి తిరిగి మొక్కలను అందజేశారు. భావితరాలకు మంచి వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గోధుమ కుంటా పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి , ఉప సర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-కాప్రా

మారుతీ కాలనీ లో ఉన్న డ్రయినేజీ పెద్దది చెయ్యాలి అని, కొత్త ఎలక్ట్రికల్ పోల్స్ కావాలి అని, డామేజ్ అయిన మాన్ హోల్స్ కొత్తగా కట్టించాలి అని కోరుతూ చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను శనివారం మారుతీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పలుగుల మహేందర్, ఉపాధ్యక్షులు రమణ, దేవాలయ చైర్మెన్ బోగోతు మల్లయ్య ప్రచార కార్యదర్శి మధుసూధన్ రెడ్డి, డివిజన్ నాయకులు బాలరెడ్డి, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా



సోనియా గాంధీ నగర్ ఫేస్ -2 వాల్మీకి చెందిన ఆరే పల్లి శ్రీనివాసులు - త్రివేణి దంపతుల నాలుగు సంవత్సరాల వయసు గల కుమారుడు ఆరేపల్లి జస్వంత్ ప్రమాదవశాత్తు చనిపోయిన విషయం తెలుసుకొని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కాలనీ వాసులు దాసరి కనకయ్య శివ, బాలకష్ణ, నరేష్, ఆండాలు, భాగ్యమ్మ బీ.ఆర్.ఎస్ నాయకుడు నాగిళ్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్ రెడ్డి నగర్ కాలనీకి చెందిన యాదసత్తయ్య అకాల మరణం వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, బీ.ఆర్.ఎస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, ధనంజయ్ గౌడ్, వెంకట్ రెడ్డి, భాను చందర్, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ-కాప్రా

మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు సౌకర్యార్థకంగా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్రవంతి, వర్క్ ఇనస్పెక్టర్ చారి, బీఆర్ఎస్ నాయకులు మధు, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాలకు రావాలని దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి బోనాలకు ఆహన పత్రికను అందజేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఈవో మనోహర్ రెడ్డి, వేద పండితులు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట



వైద్యుల పాత్ర కీలకం

నవతెలంగాణ-జవహర్ నగర్

ఆరోగ్యవంతమైన సమాజంలో వైద్యుల పాత్ర కీలకమని మాజీ వార్డు సభ్యురాలు రజితగోపాల్ అన్నారు. శనివారం కార్పొరేషన్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యవృత్తి బాధ్యతతో కూడుకున్నదని, వైద్యులుగా తమ వ్యక్తిగత జీవితంలో ఎన్నో త్యాగాలను చేయాల్సి ఉంటుందన్నారు. చింతల ధనమ్మ లత, సరితాసోనూ, సునీత, లక్ష్మి, వైద్యులు పాల్గొన్నారు.

అన్ని కాలనీలలో మెరుగైన నీటి సరఫరాకు చర్యలు

- ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



అన్ని కాలనీలలో మెరుగైన నీటి సరఫరాకు తగిన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన 133 మచ్చ బొల్లారం డివిజన్ సా యి బృందావన్ కాలనీ లోని వెంకన్న నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన , స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్ తో కలిసి మంచినీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని కాలనీలకు మౌలిక వసతులు కల్పనకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని కాలనీలకు మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి, రాజశేఖర్, ఓంకార్, రామ్, రతన్ రెడ్డి, ఓంకార్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, నారాయణ రెడ్డి, సులోచన, సరిత, రమేష్, జలమండలి డీజీఎం సాంబయ్య, మేనేజర్ సుజయ్ కిషోర్, శానిటేషన్ విభాగం అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



డాక్టర్ డే పురస్కరించుకొని మాధవి క్లినిక్ హాస్పిటల్లో డాక్టర్ మాధవిని ఏఆర్ టీ ఫెర్టిలిటీ సంస్థ ప్రతినిధి లు కలిశారు ఈ సందర్భంగా డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందజేసి కేక్ కట్ చేశారు.

నవతెలంగాణ-బేగంపేట

అంధత్వ నివారణకు కృషి

- కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్

నవతెలంగాణ-బేగంపేట్



సనత్ నగర్ నియోజకవర్గం లో అంధత్వ నివారణకు తన వంతు కృషి చేస్తానని సనత్ నగర్ కాంగ్రెస్ నాయ కులు సరోజినీ దేవి హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్ గౌడ్ తెలిపారు. శనివారం బన్సీ లాల్ పేటలోని పద్మారావు నగర్ పార్కులో జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ రవీందర్ గౌడు కు పలువురు కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తాను సనత్ నగర్ నియోజకవర్గం దత్తత తీసుకొని ఉచితంగా కంటి ఆపరేషన్లు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు . రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలు పంపిణీ చేశామని ఆయన గుర్తు చేశారు. బల్కంపేటలో తనకు శంకర నేత్రాలయం హాస్పిటల్ ఉన్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ఓబీసీ నాయ కులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు, నవీన్ గౌడ్, సంజయ్ యాదవ్ తదితరులు, పాల్గొన్నారు.

సీపీఆర్‌పై ట్రాఫిక్ పోలీసులకు ట్రైనింగ్

నవతెలంగాణ-అంబర్ పేట

అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి సిపిఆర్ విధానం ద్వారా మనిషి ప్రాణాలను ఎలా కాపాడవ చ్చుననే అంశంపై టీఎక్స్ ఆస్పత్రి వైద్య బృందం శనివారం ఆస్పత్రిలో శిక్షణ ఇచ్చింది. బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ కమిషనర్ జి.శంకర్ రాజు ఆదేశాల మేరకు బేగంపేట్ టీటీఐ సిబ్బంది, ఎస్ఐ జ్యోతి, టీఎక్స్ ఆస్పత్రి వైద్య బృందం, అనస్తీషియా అండ్ క్రిటికల్ కేర్ డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రియాజ్, డాక్టర్ కె.శాంతి, ఎంఎస్.బిందు సహాయంతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ జి.శ్రీనివాస్ వర్మ పోలీస్ సిబ్బందికి సిపిఆర్ విధానంలోని మెళకువలను వివరించారు. రోడ్లపై అకస్మాతుగా ఎవరైనా పడిపోయి నప్పుడు ప్రథమ చికిత్స అందించడంతో పాటు, సీపీఆర్ విధానంపై ట్రాఫిక్ సిబ్బంది ప్రతిఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వివరించారు.ఈ కార్యక్రమంలో యాభై మంది పోలీసులు, టిఎక్స్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.





పంజాబ్ రాష్ట్రానికి చెందిన ప్రిజన్స్ డైరెక్టర్ జనరల్ అరుణ్ పాల్ సింగ్ శనివారం చర్లపల్లి సెంట్రల్ జైలును సందర్శించారు. జైల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. అధికారులు, సిబ్బందితోపాటు ఖైదీలతో అరుణ్ పాల్ సింగ్ మాట్లాడారు. జైల్లో అమలవుతున్న కార్యక్రమాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజేష్, డీఐజీ మురళీబాబు, సంతోష్‌కుమార్, జైల్ సూపరింటెండెంట్ బి.సత్తయ్యతోపాటు డిప్యూటీ జైల్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో/కాప్రా

వైద్యులు భగవంతుడితో సమానం

- డాక్టర్స్ డే సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వైద్యుడు భగవంతుడితో సమానం, తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్‌లో డివిజన్ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న, డాక్టర్ మను పప్పన్‌ను, దొడ్ల వెంకటేష్ గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా వైరస్‌పై వైద్యులే ముందుండి పోరాటం చేసారని గుర్తుచేశారు. తమ ప్రాణాలను ఫణంగా పెట్టి లక్షలాది మంది ప్రాణాలను కాపాడిన ఘనత వైద్యులదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, సాయి గౌడ్, హాస్పిటల్ సిబ్బంది ఆర్.భవాని, జి.సుజిలీలా, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

- మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నాణ్యతా ప్రమాణాలను ఉల్లంఘించకుండా నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు పగుడాల బాబురావు అన్నారు. శనివారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శివశక్తినగర్‌లో వేస్తున్నటువంటి సీసీ రోడ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నవీన్ కుమార్, కృష్ణ రెడ్డి, అశోక్ కుమార్, మధు, గోపాల్ శర్మ, వేణు గోపాల్, ఎన్వి రావు, వెంకట్, వినయ్ గుప్త, సురేష్, లలిత్, మని, నాగభూషణం, శివ రెడ్డి, పవన్, శ్రీనివాస్, ముబరక్ పాష, శ్రీను, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకై ఉద్యమిస్తాం



- సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్ సీపీఐ కార్యాలయంలో శనివారం సమావేశ కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలకు, అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, జిల్లావ్యాప్తంగా కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను కబ్జా చేసి, అమాయక ప్రజలకు లక్షలాది రూపాయలకు అమ్మి మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయం అంతా తెలిసి కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పందమన్నారు. స్వయంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగే వదిలేస్తే కొద్ది రోజులలో ప్రభుత్వ భూమి అంటూ కనిపించన్నారు. కావున సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా పోరాడుతూ అవసరమైతే కోర్టుకు వెల్లుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు దశరథ్ ,స్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణ, పి.శ్రీనివాస్, మండల నాయకులు వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



- లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ దీపక్ బట్టాచారీ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

స్వచ్ఛంద సంస్థలు, దాతలు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ దీపక్ బట్టాచారీ అన్నారు. శనివారం "డాక్టర్స్ డే "పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ సమీపంలోని బాపు నగర్‌లో గల ఆర్ఎస్‌కే హై స్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ (నార్త్), ఆర్ఎస్‌కే పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (సూరారం) నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు, పాఠశాల కరస్పాండెంట్ లయన్ కె.రామేశ్వర్ రెడ్డి, పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయ్ కుమార్ శెట్టి, పూర్వ అధ్యక్షులు లయన్ పి.కృష్ణ, జోనల్ చైర్మెన్ లయన్ వినోద్ జాదవ్, కార్యదర్శి లయన్ బీరు ఆంజనేయులు, లయన్ చల్లా శ్రీనివాసరెడ్డి, లయన్ బి. శ్రీనివాస్ రెడ్డి, లయన్ కోనేరు కిషోర్, లయన్ అరుణ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో గత కొన్నేండ్లుగా సామాజిక సేవలతో పాటు వైద్య సేవలు నిర్విరామంగా చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా పేద, సామాన్య ప్రజలు నివసిస్తుంటారని వారికి ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. వివిధ భాగాలకు చెందిన సాధారణ, గైనకాలజీ, పెడియాట్రిక్స్, (చిన్నపిల్లల)ఎముకల, దంత, చర్మ వైద్యనిపుణులచే పాఠశాల విద్యార్థులతోపాటు, వారి తల్లిదండ్రులకు, పరిసర ప్రాంతాల వాసులకు సుమారుగా 600 మంది వరకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మల్లారెడ్డి ఆస్పత్రి సిబ్బంది ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.అరుణ రెడ్డి, అనస్థీషియా డాక్టర్ కె.శరత్ కృష్ణారెడ్డి, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్. బిందుప్రియ, పాఠశాల ఉపాధ్యాయులు, సంఘ సేవకులు ఎస్. గోపాల్ రెడ్డి మల్లారెడ్డి హాస్పిటల్ ఇంచార్జ్ రవికిరణ్, ఎగ్జిక్యూటివ్‌లు పవన్, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ అఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ అయూబ్ ఖాన్‌కు సన్మానం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బ్యాంక్ అఫ్ ఇండియా సంస్థలో నలుభై సంవత్సరాలు సేవలందించిన చీఫ్ మేనేజర్ అయూబ్ ఖాన్ జూన్ 30న శుక్రవారం సాయంత్రం నగరంలోని బషీర్ బాగ్‌లొని జోనల్ కార్యాలయంలో జోనల్ మేనేజర్ సుభాకర్ మాల్యబత్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పదవి విరమణ వేడుకల సందర్భముగా కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి వాకిటి రామ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భముగా వాకిటి రామ్ రెడ్డి మాట్లాడుతూ, అయూబ్ ఖాన్ 2020లో బాలానగర్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్రాంచ్‌లో ముఖ్య నిర్వాహకులుగా విధులు నిర్వర్తిస్తూ వినియోగదారులకు కరోనా సమయంలో విశిష్టమైన సేవలందించి, చిన్న తరహా పరిశ్రమలకు తనవంతు తోడ్పాటు అందించి మంచి మేనేజర్‌గా పేరుతెచ్చుకున్నారని కొనియాడారు. సమాజసేవలో తన వంతు కర్తవ్యం నిర్వహించాలని, ఆయురారోగ్యంతొ సుఖ జీవనం గడుపాలని కోరారు. ఈ కార్యక్రమములో బ్యాంక్ అఫ్ ఇండియా డిప్యూటీ జోనల్ మేనేజర్స్ కిశోర్ చంద్, రమేశ్ చంద్ కంది, అనిరుధ్‌రావు దేశ్ పాండే, బ్యాంక్ సిబ్బంది, బాలానగర్ బ్రాంచ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

రాబోయే వర్షాకాలంను దృష్టిలో పెట్టు కొని వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో చేపడుతున్న వరద నీటి కాలువ, నిర్మాణ పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తిరునని పనులలో వేగం పెంచాలన్నారు. ప్రతి కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, హైదర్ నగర్ డివిజన్‌ని ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కుమార స్వామి పాల్గొన్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-దుండిగల్

ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు, కట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు త్వరితగతిన ఇవ్వాలనిప్రజాసంఘాల పోరాట వేదిక బాచుపల్లి మండల కన్వీనర్ బి.వెంకట రామయ్య కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళ బాలపీరు సీఐటీయు మండల అధ్యక్షులు వెంకటరాజ్యం శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతి పత్రం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన నేటికీ పేదలు మరింత పేదలుగా ఉన్నత వర్గాలు మాత్రం బడా పెట్టుబడిదారులుగా ముందుకు పోతున్న పరిస్థితి ఉన్నదని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక అసమానతలు రోజురోజుకు పెరుగిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఏపార్టీ అధికారం చేపట్టిన పేదలకు మాత్రం నిలువ నీడ లేదని ఉండడానికి ఇల్లు, కుటుంబ పోషణ కోసం సాగుభూమి, చనిపోతే బొంద పెట్టుకోవడానికి ఆరడుగుల స్థలం లేని దుస్థితి నేటికీ కొనసాగడం చాలా దారుణమైన విషయం మని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాల పాలనలో అదిగో డబల్ బెడ్ రూమ్ ఇదిగో డబల్ బెడ్ రూమ్ అని కాలం ఎల్లదీశారని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వక, స్థలం ఉంటే 5 లక్షలని, 3 లక్షలని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ప్రభుత్వం నేటికి అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎందుకు పంచడం లేదని ప్రశ్నించారు. నిన్నగాక మొన్న ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు నిర్మాణానికి ఇస్తున్నా ప్రభుత్వం నియోజకవర్గానికి కేవలం 3000 ఇల్లు మాత్రమే ఇస్తానని చెప్పడం సరికాదని ఇంటి స్థలం ఉండి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి 3 లక్షలు కాకుండా 5 లక్షల రూపాయలు నగదు రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు పంచాలని కోరుతూ ఈనెల జులై 3న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను మేడ్చల్ జిల్లా ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో ఇండ్లు లేని పేదలందరూ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. బాచుపల్లి మండల ప్రజాసంఘాల పోరాట వేదిక కెవిపిఎస్ బాచుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు పి.స్వామి, మల్లికార్జున్, సీఐటీయు నాయకులు పెంటయ్య మనీ, లింగమ్మ నాగశేషు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌లను సత్కరించిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

డాక్టర్స్ డే సందర్భంగా తూము శ్రావణ్ కుమార్ ఆర్ఎంపి డాక్టర్లను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసాపేట్‌లో నివసించే పేద ప్రజలకు, ఆపత్కాలంలో అత్యవసర సేవలు అందించి ప్రజల ప్రాణాలు కాపాడే ఆర్ఎంపి డాక్టర్ల సేవలు వేలకట్టలేనివన్నారు. అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్స అందిస్తున్న డాక్టర్‌లు స్థానిక నిరుపేదలకు వైద్య సేవలు చేస్తూ, వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని, డాక్టర్స్ డే పురస్కరించుకుని ఆర్ఎంపి డాక్టర్‌లను శాలువాతో సత్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో



డి.శ్రీనివాస్, వై.శ్రీనివాస్ , ఈశ్వర్, వేణు గోపాల్, కిషోర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కౌన్సిలర్ తుడం గణేష్



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నట్లుగా కౌన్సిలర్ తుడం గణేష్ తెలిపారు. శనివారం వార్డు పరిధిలోని బంగారు మైసమ్మ ఆలయం నుండి ప్రారంభమైన సీసీ రోడ్డు పనులను మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహారెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.10లక్షల నిధుల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డిల సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు తన శ్రాయశక్తుల కృషి చేస్తానని వెల్లడించారు.

ఆటో అదుపు తప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ- మేడ్చల్

ఆటో అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ వైపు నుండి ఆటోలో రావాల్‌కాల్ గ్రామానికి కార్మికులు వస్తుండగా ఒక్కసారిగా ఆటో అదుపుతప్పి పడిపోయింది. అందులో ఉన్న కార్మికులు తీవ్ర గాయాలు కాగా అదే ఆటోలో ప్రయాణిస్తున్న కార్మికుడు మద్దిలేటి (30) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతుదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కర్ణాటక రాష్ట్ర మంత్రిని కలిసిన వెంగల్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శనివారం తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏనుముల రేవంత్‌రెడ్డి నివాసంలో, వెంగళరావు, రేవంత్ రెడ్డితో కలిసి ఎన్ఎస్.రాజు మినిస్టర్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైనర్ ఇరిగేషన్ కర్నాటక స్టేట్ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాక్షలు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ పీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు తదితరులు పాల్గోన్నారు.

కబ్జాల నుంచి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి

- ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్

నవతెలంగాణ- మేడ్చల్

కబ్జాల నుండి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం



మీడియాతో ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామంలోని సర్వే నంబర్ 258లోని ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. చెరువు శిఖం, ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి, కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

తల్లి దండ్రులు జన్మనిస్తే..వైద్యులు పునర్జన్మనిస్తారు



- కేంద్ర నిర్వాహకులు కట్టా నరసింగరావు

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

తల్లి దండ్రులు జన్మనిస్తే..వైద్యులు పునర్జన్మనిస్తారని కట్టా వారి సేవా కేంద్ర నిర్వాహకులు కట్టా నరసింగరావు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం కేపీహెచ్‌బీ కాలనీ రమ్య గ్రౌండ్ మిత్ర బృందం సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, కాలనీ రోడ్ నెంబర్ ఒకటిలో వున్న మై హెల్త్ హాస్పిటల్ డాక్టర్ కళ్యాణ్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువగా పేదవారు నివసించే కాలనీ అయిన 3వ ఫేస్‌లో ఉచితంగా బీపీ, షుగర్, పరీక్షలు నిర్వహించారన్నారు. దేశంలో డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ ఆరోగ్య రంగానికి ఆయన చేసిన సేవలకుగాను జూలై 01న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. 14 సంవత్సరాల పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజల ప్రశంసలను అందుకున్నారన్నారు. తన కష్టనష్టాలను పక్కనబెట్టి రోగుల సేవలో తరిస్తారన్నారు. అన్ని వృత్తుల్లో కెల్లా వైద్యవృత్తి పరమ పవిత్రమైనదనీ, ఏటా జూలై1న వరల్డ్ డాక్టర్స్ డేగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్ కళ్యాణ్ కుమార్, మార్కెటింగ్ టీం అన్వేష్, మల్లికార్జున, యార్లగడ్డ రవి కాంత్, కాలనీవాసులు పెండేల వెంకట కోటేశ్వరరావు, ఏనూతుల మహేష్, శ్రీనివాసరావు, వెంకట్రావు, సూర్యనారాయణ, వెంకటయ్య, గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

" ప్రగతి యాత్ర "లో భాగంగా 80వ రోజు ఎమ్మెల్యే పర్యటన..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో " ప్రగతి యాత్ర "లో భాగంగా 8వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా ఎస్టేట్ కాలనీలో పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించి మిగిలి ఉన్న పనులను తెలుసుకున్నారు. రూ.75 లక్షలతో సీసీ రోడ్ల అభివృద్ధి, మంచినీటి సౌకర్యం కల్పించినందుకు కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. శాలువతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. మిగిలి ఉన్న సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్, పార్క్ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరగా, అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. వాటిని త్వరలోనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రాజేష్, ఏఈ. సురేందర్ నాయక్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విట్టల్, జనరల్ సెక్రెటరీ నంబూరి, వైజ్ ప్రెసిడెంట్ పార్థసారథి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ సీనియర్, నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ ఆల్విన్ కాలనీ



- దొడ్ల రామకృష్ణ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ తనయుడు దొడ్ల రామకృష్ణ గౌడ్ చేపట్టిన, 'గుడ్ మార్నింగ్ ఆల్విన్ కాలనీ' మూడవ విడత కార్యక్రమంలో భాగంగా, శనివారం ఉదయం డివిజన్ పరిధిలోని ఖాజా నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించి, కాలనీ వాసులను కలిసి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా వీధులలో చెత్త వేయకుండా, ప్రజలలో అవగాహన తీసుకురావాలనే ముఖ్య ఉద్దేశంతో, ఈ గుడ్ మార్నింగ్ ఆల్విన్ కాలనీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఖాజా నగర్‌లో దాదాపు తొంభై శాతం అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, కాలనీ చివర కొంచెం డ్రైనేజీ లైన్ పెండింగ్ ఉన్న సమస్యను, 'గుడ్ మార్నింగ్ ఆల్విన్ కాలనీ' కార్యక్రమం ద్వారా స్థానిక ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అలాగే స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నోళ్ల శ్రీనివాస్, కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, కైసర్, ప్రదీప్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా సమ్మద్, ముజీబ్, అగ్రవాసు, యస్మిన్, పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ



నవతెలంగాణ-శామీర్ పేట

చదువుతోనే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని ఉప్ప రిపల్లి మాజీ సర్పంచ్ కట్టెల రవీందర్ అన్నారు. శామీర్ పేట మండలంలోని పొన్నాల ప్రైమరీ స్కూల్‌లో శనివారం హెచ్ ఎం.సింగం సంజీవ ఆధ్వర్యంలో, ఉప్పరి పల్లి మాజీ సర్పంచ్ శ్రీ కట్టెల రవీందర్, విద్యార్థులకు నోటుబుక్కులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలనుండి ఉచితంగా నోట్ పుస్తకాలు, సామగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని అని తెలిపారు. హెచ్. సంజీవ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ఒక వాలంటరి టీచర్‌ని నియమించాలని కట్టెల రవీందర్ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఆయన టీచర్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు, గ్రామస్తుల తరపున హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కట్టెల దినేష్, పొన్నాల్ గ్రామ సర్పంచ్ సుకన్య సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ మౌనిక శివవీర ప్రసాద్, ఎస్ ఎంసీ చైర్మెన్ లక్ష్మయ్య, వైస్ చైర్మెన్ మమత, వార్డు సభ్యులు కలికోట ప్రభాకర్, ఉపాధ్యాయులు రవీందర్ చారి, పవిత్ర పాల్గొన్నారు.

సీఐ రాజశేఖర్ రెడ్డికి ప్రశంసాల జల్లులు



నవ తెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగిన గ్రూప్ 4పరీక్ష రాయ డానికి వచ్చిన ఓ అమ్మాయి తాను రాయా ల్సిన పరీక్ష కేంద్రానికి బదులుగా మరో పరీక్ష కేంద్రానికి వెళ్లింది. దీంతో అక్కడే వీధులలో ఉన్న మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ పోలీస్ సిబ్బంది తమ పెట్రోలింగ్ కారులో ఎక్కించుకొని సరైన సమయానికి అమ్మాయిని సరైన పరీక్ష కేంద్రానికి చేర్చారు. ప్రస్తుతం ఈ వార్త ఇంటర్నెట్‌లో హల్ చల్ చేస్తోంది. స్టూడెంట్‌కి సహకరించిన పోలీసు సిబ్బందిని మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

నీరు రోడ్లపై నిలిచిపోకుండా డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

- కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

వర్షాకాలం దృష్ట్యా నీరు రోడ్లపై నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం కేపిహెచ్‌బీ డివిజన్ పరిధిలోని వసంత్ నగర్‌లోని పార్కును ఆయన పరిశీలించారు. అనంతరం పార్కులో గల మౌలిక సదుపాయాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు. మ్యాన్ హెూల్స్ కు సంబంధించి ఎక్కడా కూడా తెరిచి ఉంచకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా వర్షం వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎత్తైన ప్రాంతంలోనే నడిచే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంత్ నగర్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ బ్రహ్మయ్య అర్బన్ ఫారెస్ట్ విజయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

'హెయిర్ క్రియేషన్స్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ' హెయిర్ క్రియేషన్స్ ' క్లినిక్ 12వ బ్రాంచ్ ను శని వారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక చైర్మెన్ సన్న శ్రీశైలం యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొదట జ్యోతి ప్రజ్వలన చేసి యాజమాన్యంకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సన్న కవిత శ్రీశైలం యాదవ్, హెయిర్ క్రియేషన్స్ ఎండి రజనీ, ఎండి వినాయక్, డాక్టర్లు సింధు, దీప్తి, నాయకుడు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కొడే మహేష్ సహకారంతో సీఎంఆర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శనివారం వార్డు ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం కౌన్సిలర్ కొడే మహేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీలో రోడ్ల పరిశీలన



నవతెలంగాణ -వనస్థలిపురం

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీలో శనివారం కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీకి రోడ్‌ను మంజూరు చేసినట్లు తెలిపారు. వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే డ్రైనేజ్, మంచినీటి పైప్ లైన్ల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ, గాయత్రీ నగర్ ఫేస్ 2 అధ్యక్షులు రాజు గౌడ్, ఉపాధ్యక్షులు రవీందర్ గుప్తా, కార్యవర్గ సభ్యులు భిక్షమయ్య, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కార్పొరేటర్ లచ్చిరెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సూచించారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ కాలనీలో శనివారం ఆరతీ లైబ్రరీలో అపోలో హాస్పిటల్స్, స్మార్ట్ విజన్, ఫ్రంట్ డెంటల్ వారి సౌజన్యంతో ఉచిత ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీల ప్రజల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కిషన్ రావు, ట్రెజరర్ ప్రసాద, సహాయ కార్యదర్శి జంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు చౌదరి, బుచ్చయ్య ఆంజనేయులు పాల్గొన్నారు.

సమాజంలో విద్యతోనే గుర్తింపు

- బీఎస్పీ మహిళా కన్వీనర్ ఇందుమతి

నవతెలంగాణ-బడంగ్ పేట్

పేద విద్యార్థులకు విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బీఎస్పీ పార్టీ మహిళా కన్వీనర్ ఇందుమతి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్ గుల్ గ్రామంలో ఉన్న పార్యం విజయ భారతీ విద్యాసాగర్ చారిటబుల్ ట్రస్ట్‌లోని పేద విద్యా



ర్థులకు శనివారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందుమతి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీఎస్పీ అధికారంలోకి వచ్చి.. డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సీఎం అయితే.. రాష్ట్రంలో అందరికీ ఉచిత విద్య, వైద్యం అందిస్తారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నరేందర్, యామిని, అరవింద్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో నగర్ లారీల అడ్డా తీసివేద్దాం

- అందరి సహకారం కావాలి
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

ఆటో నగర్ లారీల అడ్డా తీసివేద్దాం..కానీ అందరి సహకారం కావాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ నందు ఈస్టర్న్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురం తూర్పు 22 కాలనీల సంయుక్త సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే ముందుగా హైకోర్టు కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన ఐరన్ మెష్ జాలితో పాటు కాలనీవాసులు సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను ప్రారంభించారు. తర్వాత పలువురు కాలనీ సమస్యలు, ముఖ్యంగా ఎన్నో ఏండ్లుగా ఎదుర్కొంటున్న ఇసుక లారీల అడ్డా, తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో నగర్ లారీల అడ్డా పోవాలంటే..చుట్టుపక్కల కాలనీ వాసుల అందరి సహాయ సహకారాలు కావాలని అన్నారు. లారీల అడ్డా సమీపంలో అడ్డదిడ్డంగా పెడుతున్న లారీలకు భారీ జరిమానా విధించాలని పక్కనే ఉన్న ట్రాఫిక్ అధికారులకు సూచించారు. ఈ ప్రాంతంలో రాత్రిపూట పోలీసు అధికారులచే గట్టి బందోబస్తు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. రిజిస్ట్రేషన్ ఆఫీస్ కూడా తరలిస్తానని హామీ ఇచ్చారు. వరదనీటి కాల్వ పనుల్లో భాగంగా 13.5 కిలోమీటర్ల మేర డ్రైన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు10 కిలోమీటర్ల మేర డ్రైన్స్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇంకా 3 కిలో మీటర్ల పనులు పూర్తి అయితే ఎలాంటి వరదనీటి సమస్యలు ఉండవని వివరించారు. నియోజక వర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రజలు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్, ఎల్బీనగర్ సర్కిల్ 10బి వాటర్ వర్క్స్ మేనేజర్ వినోద్, మాజీ కార్పొరేటర్లు సామ తిరుమల రెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ హరిక్రిష్ణ, ఈస్టర్న్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దీపావళి శ్రవణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ లక్ష్మణ్ రెడ్డి, కోశాధికారి బాదం శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, నరసింహారావు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

హయత్ నగర్ :

రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

నియోజకవర్గ పరిధిలోని ప్రతీ కాలనీలో ముఖ్యంగా దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్సూరాబాద్ డివిజన్ నందు పలు కాలనీ అభి



వృద్ధికి గతంలో దాదాపు 78 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. దానిలో భాగంగా రూ.26 లక్షలతో వీరభోగ వసంతరాయ నగర్‌లో పోలీస్ క్యాంటీన్ దగ్గర దెబ్బతిన్న సీసీ రోడ్లకు, సుమారు రూ.15 లక్షలతో నర్సరీ (రోడ్డు నెం.4 నుండి 5 లింక్ రోడ్డు) వద్ద సీసీ రోడ్డు, మోడల్ మార్కెట్, వార్డ్ నెం.లోని జడ్జెస్ 1 కాలనీ వద్ద సహారా కాంపౌండ్ వాల్ దగ్గర సీసీ రోడ్లకు, సుమారు రూ.37లక్షలతో హయత్ నగర్ సర్కిల్-3లోని మన్సూరాబాద్‌లోని వార్డు.నెం.12లోని వినాయకనగర్ ఫేజ్-1లో ప్లాట్ నెం.7 నుంచి కమ్యూనిటీ హాల్ వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ తాగు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళలు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశం



నవతెలంగాణ- ఉప్పల్

ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో శనివారం కార్పొరేటర్ బన్నాల గీత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్‌లో మోడల్ స్మశాన వాటిక పనులను త్వరలో చేపట్టాలని కోరారు. టెండర్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. వెంటనే పనులకు శంకుస్థాపన తేదీలను ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. ఉప్పల్ నియోజకవర్గంలోనే ఎక్కడా లేని విధంగా అధునాతనమైన టెక్నాలజీతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వెంటనే పనులు మొదలుపెట్టి అతి త్వరలోనే చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఈ మోడల్ స్మశాన వాటికను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.ఈ సమావేశంలో ఈఈ నాగేందర్, డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

త్వరలో నాగోల్ పీఎస్ ప్రారంభం





నవతెలంగాణ -నాగోల్

త్వరలోనే నాగోల్ పీఎస్ ప్రారంభం కానున్నట్లు రాచకొండ కమిషనర్ డి.ఎస్ చౌహాన్ ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ, ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్ రెడ్డిలతో కలిసి ఆయన మమతనగర్ లో త్వరలో ప్రారంభం కానున్న నాగోల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ముందుకు సాగుతున్న

మహాజన్ సంపర్క్ అభియాన్



నవతెలంగాణ-వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో ఎన్జీవోస్ కాలనీలో మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా శనివారం మేర బూత్ సబ్ సే మజ్ బూత్ నిర్వహించిన సమావేశానికి బీజేపీ అల్పకాలిక విస్తారక్ అశోక్ కుమార్జి, కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి శరత్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ శర్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివ శంకర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త నర్సమ్మకు మంత్రి మల్లారెడ్డి నివాళి



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ అత్త కొత్త నర్సమ్మ శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చెంగిచెర్లలో నర్సమ్మ మృత దేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. తర్వాత ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నర్సమ్మకు నివాళులర్పించిన వారిలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చి రెడ్డి, కార్పొరేటర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు ఉండాలి

రోటర్ డ్యామ్ అంతర్జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి, డైరెక్టర్ స్వేతారెడ్డి



నవతెలంగాణ - ఘటకేసర్

విజ్ఞానంతో పాటు నాయకత్వ లక్షణాలను కూడా కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ రూపారెడ్డి, డైరెక్టర్ స్వేతారెడ్డిలు విద్యార్థులకు సూచించారు. ఘటకేసర్ మండలం చౌదరి గూడ పరిధిలోని రోటర్ డ్యామ్ అంతర్జాతీయ పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థి మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థి మండలికి ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం చెప్పినట్లుగా విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను ఏర్పర్చుకోవాలని సూచించారు. రోటర్ డ్యామ్ అంతర్జాతీయ పాఠశాల యాజమాన్యం ఆ దిశగా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తుందని వివరించారు. తర్వాత నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనగర్జన సభకు తరలి రావాలి

- కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడి



నవతెలంగాణ - హస్తినాపురం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నేడు నిర్వహించనున్న జనగర్జన సభకు తరలి రావాలని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే సభకు కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ హాజరవుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన నిర్వాకాల వల్ల తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను ఇచ్చినా ఇవ్వకున్నా సొంత వాహనాల్లో సభకు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడో యాత్ర ప్రభావంతో కర్నాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణలో కూడా అదే ఫలితాలు పునరావృతం అవుతాయని జోస్యం చేప్పారు. రాహుల్ గాంధీ సమక్షంలో రేవంత్ రెడ్డి నేతత్వంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభకు విశేషమైన ప్రాముఖ్యత సంతరించుకుందనీ, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

పర్వత్ నగర్‌లో ఘనంగా డాక్టర్స్ డే



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా అల్లపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ లక్ష్మీ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం పర్వత్ నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి ఓబీసీ ఉపాధ్యక్షులు పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బొంత హరికృష్ణ, ఉపాధ్యక్షులు శ్రావణ్, కోశాధికారి సాయిచంద్, అంకిత్ సింగ్, అభిషేక్, సైదయ్య, రామకృష్ణ, మహదేవ్, అల్లపూర్ డివిజన్ ఇంచార్జి శివ సదన్ పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ అయాచితం శ్రీధర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

గ్రంథాలయాల అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యక్రమాలపై చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డితో కలిసి గ్రంథాలయ పనులపై శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయాలను త్వరగా పూర్తి.. ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయాల అదనపు డైరెక్టర్ అపర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథపాలకుడు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్‌డే వేడుకలు

నవతెలంగాణ- ఘట్కేసర్

ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యుడు దేవుడితో సమానం అని పోచారం మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ చింతల రాజశేఖర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ పల్లె దావఖానాలో జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా శనివారం డాక్టర్ సుదేష్ణను శాలు



వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన సిబ్బంది, లోకేష్ నాయక్, కదం రాజు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ :



సమాజంలో కనిపించే దేవుళ్ల వైద్యులు అని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడలో 10వ రోజు పాదయాత్రకు మద్దతుగా బీజేపీ మెడికల్ సెల్ వైద్యులు అల్మాస్ గూడ శ్రీశ్రీ హెూమ్స్ లో డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు తోట శ్రీధర్ రెడ్డి, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, పద్మ ఐలయ్య, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గుడెపు ఇంద్రసేన, రామోజీ అమితా శ్రీశైలం చారి, గౌర రమాదేవి శ్రీనివాస్, అనితా ప్రభాకర్ పాల్గొన్నారు.

వనస్థలిపురం :



డాక్టర్స్‌కు బచ్పన్ స్కూల్ విద్యార్థుల శుభాకాంక్షలు

ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా బచ్పన్ స్కూల్‌కు చెందిన అకాడమిక్ హైట్స్ విద్యార్థులు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ లోని ఈ జేహెచ్ ఎస్ సెంటర్లో శనివారం డాక్టర్లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తర్వాత విద్యార్థులు స్వతహాగా తయారుచేసిన గ్రీటింగ్ కార్డ్స్‌ను అందజేశారు. అనంతరం వనస్థలిపురం సెంటర్ ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమీర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యజువాన్ మహమ్మద్, డెంటల్ డాక్టర్‌ను కలిసి వారికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైద్య బృందం పిల్లలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి గురు పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-ఎల్బీనగర్

